


KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 351 పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం - 26 - మే - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba

## భారత్ వృద్ధికి గ్రోత్ ఇంజిన్‌గా ఏపీ.. సీఎం చంద్రబాబు


2

**వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి అన్ని రాష్ట్రాలు కలిసిరావాలని పిలుపునిచ్చారు.**

అమరావతి : భారత్ వృద్ధికి గ్రోత్ ఇంజిన్‌గా ఆంధ్రప్రదేశ్ ఉండనుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నీతి ఆయోగ్ సమావేశం అనంతరం ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఎన్డీయే కూటమి రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 2047 స్వర్ణాంధ్ర లక్ష్యంతో పని చేస్తున్నామని చెప్పారు. 2047- వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి అన్ని రాష్ట్రాలు కలిసిరావాలని పిలుపునిచ్చారు. డేటా మేరకు భారతదేశం 2028 నాటికి 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని జోస్యం చెప్పారు. ప్రధాని మోడీ దార్శనిక నాయకత్వంలో ప్రపంచంలోనే దేశం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిన భారత్

### మోదీ నాయకత్వాన్ని కొనియాడిన పవన్



- మోదీ దార్శనికత వల్లే భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందిన్న పవన్
- వికసిత్ భారత్-2047 వైపు వెళ్లేందుకు ఇదో ముఖ్యమైన అడుగని 'ఎక్స్'లో వెల్లడి
- "గత దశాబ్ద కాలంగా ఎన్డీయే సుపరిపాలనతో భారత్ అనేక రంగాల్లో వృద్ధి సాధించింది.

ఢిల్లీ: ప్రపంచంలో భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినట్లు నీతిఆయోగ్ ప్రకటించడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.

## "మన్ కీ బాత్" లో తెలుగు రాష్ట్రాల అంశాలను ప్రస్తావించిన ప్రధాని మోడీ..

- "డ్రోన్ టెక్నాలజీ"ని గ్రామీణ స్థాయికి తీసుకెళ్లడంలో ఈ పరిణామం ఒక గొప్ప ముందడుగు.
- "11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం" ఈ ఏడాది జూన్ 21 న విశాఖపట్నంలో జరగనున్న
- 'డ్రోన్ దీదీలు" తెలంగాణలో వ్యవసాయంలో పెను మార్పులు తీసుకొస్తున్నారని వెల్లడించారు.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'యోగ ఆంధ్ర' అనే ప్రత్యేక ప్రచారం


2లో..

ఢిల్లీ: "మన్ కీ బాత్" లో తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలపై ప్రధాని మోడీ ప్రస్తావించారు. "డ్రోన్ దీదీలు" తెలంగాణలో వ్యవసాయంలో పెను మార్పులు తీసుకొస్తున్నారని వెల్లడించారు. తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా మహిళలు డ్రోన్లతో వ్యవసాయం చేయడాన్ని మోడీ ప్రశంసించారు. "గ్రామీణ మహిళలు డ్రోన్ ఆపరేటర్లుగా శిక్షణ పొందారు. పండ్ల తోటలకు పురుగుమందులు, శీల్దార పిచికారీ కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారు. సాంప్రదాయ పద్ధతులకంటే వేగంగా, సమర్థవంతంగా పురుగుమందులను పిచికారీ చేయవచ్చు. నీటిని, మందుల వినియోగాన్ని 30-40 శాతం వరకు తగ్గించవచ్చు. మహిళల ఆత్మవిశ్వాసం, స్వావలంబన పెరిగింది. "డ్రోన్ టెక్నాలజీ"ని గ్రామీణ స్థాయికి తీసుకెళ్లడంలో ఈ పరిణామం ఒక గొప్ప ముందడుగు. కేంద్ర ప్రభుత్వం 'డ్రోన్స్ ఫర్ అగ్రికల్చర్' పథకం కింద

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. ఏపీలో భారీ వర్షాలు


2

- ఈసారి నైరుతి రుతుపవనాలు త్వరగా ఏపీలోకి ప్రవేశిస్తుండటంతో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.
- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.
- మరో 24 గంటల్లో రాయలసీమను రుతుపవనాలు చేరుకోనున్నాయి.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఎండలతో పాటు వేడిగాడ్పులతో


## ప్రధాని మోదీ సారథ్యంలో దూసుకెళ్తున్న భారత్

- ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశం
- స్వర్ణాంధ్ర వికసిత్ భారత్ 2047 పై సీఎం చంద్రబాబు నాయుడు బ్లూ ప్రింట్‌ను ప్రదర్శించారు.
- ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు.


మిగతాది 2లో

అమరావతి, మే 25: దర్శనికుడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 4.2 ట్రిలియన్ డాలర్లతో భారత్.. ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ఆంధ్రప్రదేశ్ ముఖమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. తద్వారా జపాన్ ఆర్థిక వ్యవస్థను భారత్ దాటిందన్నారు. ఇక ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) నివేదికల ప్రకారం.. 2028 నాటికి జర్మనీ ఆర్థిక వ్యవస్థను భారత్ దాటుతుందని తెలిపారు. దీంతో నాటికి భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని తెలిపారు. ఇలాంటి తరుణంలో అన్ని రాష్ట్రాలు వికసిత్ భారత 2047 లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. దేశం ఆ వైపు పయనిస్తున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ గ్రోత్ ఇంజన్‌లా


## ఆ విద్యార్థుల వివరాలు నాకు కావాలి: ట్రంప్


2

- హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై ట్రంప్ తీవ్ర విమర్శలు
- 31% మంది విదేశీయులే, ఆర్థికంగా ప్రయోజనం లేదన్న ట్రంప్
- విదేశీ విద్యార్థుల వివరాలివ్వట్లేదని హార్వర్డ్‌పై ఆరోపణ
- ప్రభుత్వ నిర్ణయాన్ని నిలిపివేసిన అమెరికా కోర్టు
- ప్రభుత్వ చర్య రాజ్యాంగ విరుద్ధమన్న హార్వర్డ్ విశ్వవిద్యాలయం

ఢిల్లీ: వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న విదేశీ విద్యార్థుల విషయంలో తమ ప్రభుత్వం తీసుకున్న వైఖరిని ఆయన గట్టిగా సమర్థించుకున్నారు. హార్వర్డ్‌లో దాదాపు మూడో వంతు మంది విదేశీ విద్యార్థులేనని, వారి వల్ల విశ్వవిద్యాలయానికి ఆర్థికంగా ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని ఆరోపించారు.

## తెలంగాణలో రాబోయే నాలుగు రోజుల్లో భారీ వర్షాలు..!


2

- గత నాలుగైదు రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి.
- అకాల వర్షాలతో అన్నదాతలు ఆగమవుతున్నారు.
- మరో నాలుగు రోజుల పాటు తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

హైదరాబాద్ : గత నాలుగైదు రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. అకాల వర్షాలతో అన్నదాతలు ఆగమవుతున్నారు. వరి ధాన్యం తడిసి ముద్దైపోవడంతో ఆందోళన చెందుతున్నారు. మరో నాలుగు రోజుల పాటు తెలంగాణలో

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో కేటీఆర్ కీలక సమావేశం

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ
- ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ప్రత్యేక సమావేశం
- కవిత లేఖ, వ్యాఖ్యలపై చర్చించినట్లు సమాచారం
- జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాలపైనా మంతనాలు
- ఈ నెల 28న కేటీఆర్ అమెరికా పర్యటన


మిగతాది 2లో

హైదరాబాద్ :బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన కేటీఆర్, ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పార్టీలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు, రాబోయే కార్యక్రమాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇటీవల ఎమ్మెల్సీ కవిత, తన తండ్రి కేసీఆర్‌కు రాసిన అంతర్గత లేఖ బయటకు రావడం, ఆ తర్వాత ఆమె మీడియా సమావేశంలో "కేసీఆర్ దేవుడు.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి" అంటూ చేసిన వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లోనూ, రాజకీయంగానూ తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ లేఖ, కవిత వ్యాఖ్యలు, తదనంతర పరిణామాల నేపథ్యంలో కేసీఆర్ ను కేటీఆర్ కలవడం ప్రాధాన్యంత సంతరించుకుంది. పార్టీలోని ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ కార్యాచరణపై

## మన్‌కీ బాత్ ద్వారా ప్రధాని మోదీ దేశ ప్రజలతో మమేకమవుతున్నారు


2

- గ్రామీణ ప్రాంతాల్లో డ్రోన్ల వినియోగించడంపై మహిళలకు శిక్షణ ఇచ్చామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు.
- ఘటనలో 26మంది అమాయకులైన మన పర్యాటకులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.
- ప్రపంచంలో ఇలాంటి కార్యక్రమం ఎవరూ చేపట్టలేదని అన్నారు.

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్‌కీ బాత్ ద్వారా ప్రజలకు చాలా అంశాలపై అవగాహన కల్పిస్తున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంలో ఇలాంటి కార్యక్రమం ఎవరూ చేపట్టలేదని అన్నారు. ప్రధాని మోదీ ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారని చెప్పారు.

### ప్రధాని మోదీ సారథ్యంలో

# దూసుకెళ్తున్న భారత్

మొదటి పేజి తరువాయి

స్వర్ణాంధ్ర 2047 సాధనకు కృషి చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం తన ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశం శనివారం న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో స్వర్ణాంధ్ర వికసిత్ భారత్ 2047 పై సీఎం చంద్రబాబు నాయుడు బ్లూ ప్రింట్‌ను ప్రదర్శించారు. ఈ బ్లూ ప్రింట్‌పై ప్రధాని మోదీ ప్రశంసల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో కేటీఆర్ కీలక సమావేశం

మొదటి పేజి తరువాయి

వీరిద్దరూ సమీక్షించుకున్నట్లు సమాచారం. మరోవైపు, జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పార్టీ ఆధ్వర్యంలో ఏ విధంగా నిర్వహించాలనే దానిపై కూడా వీరి మధ్య చర్చలు జరిగాయని తెలుస్తోంది. కాగా, కేటీఆర్ ఈ నెల 28వ తేదీన అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. జూన్ 1న అక్కడ నిర్వహించే ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ నేపథ్యంలో, అమెరికా పర్యటనకు ముందే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించిన పార్టీ కార్యక్రమాలపై ఒక స్పష్టమైన కార్యాచరణను రూపొందించేందుకే కేసీఆర్‌తో కేటీఆర్ చర్చించినట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి.

## "మన్ కీ బాత్" లో తెలుగు రాష్ట్రాల అంశాలను ప్రస్తావించిన ప్రధాని మోడీ..

మొదటి పేజి తరువాయి

మహిళా సమూహాలకు రాయితీతో డ్రోన్లు అందిస్తోంది. శిక్షణా కేంద్రాలు, "డ్రోన్ లైసెన్సింగ్" సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయి." అని మోడీ వెల్లడించారు. ఈ మహిళలను "స్కై వారియర్స్"గా మోడీ సంబోధించారు.

### 12 ఏళ్లుగా ప్రేమలో ఉంటే, ఐశ్వర్యా రాయ్‌ని ఎందుకు పెళ్లి చేసుకున్నావ్..

అనంతరం ఏపీ గురించి మాట్లాడారు. "11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం" ఈ ఏడాది జూన్ 21 న విశాఖపట్నంలో జరగనున్న వేడుక గురించి ప్రస్తావించారు. విశాఖపట్నంలో జరిగే "అంతర్జాతీయ యోగా దినోత్సవం" కార్యక్రమంలో మోడీ హాజరవుతున్నట్లు తెలిపారు. విశాఖపట్నం ప్రకృతి సౌందర్యానికి ప్రసిద్ధి అని మోడీ కొనియాడారు. విశాఖ పరిసరాల్లో యోగా చేయడం అనుభూతిని మరింత గొప్పగా చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'యోగ ఆంధ్ర' అనే ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజేయడం, ప్రతి గ్రామానికి, పాఠశాలకు యోగా సాధన పరిచయం చేయడం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో 10 లక్షల మందికి పైగా యోగా అభ్యాసకులు పాల్గొనబోతున్నాట్లు వెల్లడించారు. ప్రత్యేక శిబిరాలు, స్కూల్ యోగా ప్రోగ్రామ్‌లు, మెగా ఈవెంట్‌లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. ఏపీలో భారీ వర్షాలు

మొదటి పేజి తరువాయి

ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమయంలో వాతావరణ శాఖ పండుగలాంటి వార్త తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో ఏపీలో 3 రోజుల పాటు భారీ వర్షాలు కురవనున్నాయి. తీరం వెంట గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయనున్నాయి. పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే ఏపీలో నైరుతి రుతుపవనాలు సోమవారం ప్రవేశించనున్నాయి. మరో 24 గంటల్లో రాయలసీమను రుతుపవనాలు చేరుకోనున్నాయి. ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ మొదటి వారంలో ఏపీలోకి ప్రవేశించే రుతుపవనాలు ఈ సారి త్వరగా రాష్ట్రానికి రానున్నాయి. సాధారణంగా రుతుపవనాలు జూన్ 1వ తేదీ నాటికి కేరళ తీరాన్ని చేరుకుంటాయి. కానీ ఈ సారి మే 24నే రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. ఈ రుతుపవనాలు కేరళ, తమిళనాడు, కర్ణాటక, మిజోరాం, తదితర రాష్ట్రాలను తాకి ఆంధ్రప్రదేశ్ వైపు కదలనున్నాయి. రుతుపవనాల రాకతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నం కానున్నారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఆ విద్యార్థుల వివరాలు నాకు కావాలి: ట్రంప్

అంతేకాకుండా, ఆ విద్యార్థులు వస్తున్న కొన్ని దేశాలు అమెరికాకు మిత్రదేశాలు కాకపోవచ్చని కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ అంశాలపై ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు. "హార్వర్డ్‌లో దాదాపు 31 శాతం మంది విద్యార్థులు విదేశీయులేనని, వారి విద్య కోసం ఆయా దేశాలు, కొన్ని సందర్భాల్లో అమెరికాకు ఏమాత్రం స్నేహపూర్వకంగా లేని దేశాలు కూడా ఒక్క పైసా చెల్లించడం లేదని, భవిష్యత్తులో చెల్లించే ఉద్దేశం కూడా వాటికి లేదని హార్వర్డ్ ఎందుకు చెప్పడం లేదు? ఈ విషయం మాకెవరూ చెప్పలేదు!" అని ట్రంప్ ప్రశ్నించారు. విశ్వవిద్యాలయానికి అమెరికా ప్రభుత్వం బిలియన్ల కొద్దీ డాలర్ల నిధులు సమకూరుస్తున్నప్పటికీ, విదేశీ విద్యార్థుల గురించి అడిగిన సమాచారం ఇవ్వడంలో హార్వర్డ్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ట్రంప్ విమర్శించారు. "ఆ విదేశీ విద్యార్థులు ఎవరో తెలుసుకోవాలనుకుంటున్నాం. ఇది సహేతుకమైన కోరిక, ఎందుకంటే మేము హార్వర్డ్‌కు బిలియన్ల డాలర్లు ఇస్తున్నాం. కానీ హార్వర్డ్ ఆ వివరాలు వెల్లడించడం లేదు. మాకు ఆ విద్యార్థుల పేర్లు, వారు ఏ దేశాలకు చెందినవారో తెలియాలి. హార్వర్డ్ వద్ద 52 మిలియన్ డాలర్లు ఉన్నాయి, వాటిని వాడుకోండి. అంతేగానీ, ఫెడరల్ ప్రభుత్వం మీకు నిధులు మంజూరు చేయాలని అడగడం మానండి!" అంటూ ట్రంప్ ఘాటుగా వ్యాఖ్యానించారు. కాగా, అంతర్జాతీయ విద్యార్థుల నమోదుకు హార్వర్డ్‌కు ఉన్న అధికారాన్ని ఉపసంహరించుకోవాలని ట్రంప్ యంత్రాంగం చేసిన ప్రయత్నాన్ని శుక్రవారం ఒక అమెరికా కోర్టు నిలిపివేసింది. విద్యావిధానాలను ట్రంప్ విధానాలకు అనుగుణంగా మార్చాలన్న వైట్‌హౌస్ ప్రయత్నాలకు ఇది అడ్డంకిగా మారింది.

## తెలంగాణలో రాబోయే నాలుగు రోజుల్లో భారీ వర్షాలు..!

భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 26న ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళ, బుధవారాల్లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలో.మీ. వేగంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 29న రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది అని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## మన్‌కీ బాత్ ద్వారా ప్రధాని మోదీ దేశ ప్రజలతో మమేకమవుతున్నారు



ప్రతినెలా చివరి ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలతో మమేకమవుతున్నారని తెలిపారు. మన్‌కీ బాత్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ సనత్‌నగర్‌లోని లింగయ్య నగర్‌లో స్థానికులతో కలసి కిషన్‌రెడ్డి ఈ కార్యక్రమం వీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో డ్రోన్లు వినియోగించడంపై మహిళలకు శిక్షణ ఇచ్చామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. వారు వ్యవసాయానికి సంబంధించిన వివిధ పనుల కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారని తెలిపారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గాంలో పాకిస్థాన్ ఉగ్రవాదులు జరిపిన ఘటనలో 26మంది అమాయకులైన మన పర్యాటకులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మన సైనికులు పాక్ ఉగ్ర శిబిరాలపై దాడులు జరిపి నాశనం చేశారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అవడంతో దేశవ్యాప్తంగా తీరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఉగ్ర దాడులను సమర్థంగా ఎదుర్కోవడంలో మన సైనికులు ముందున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు ప్రధాని మోదీ ఇవాళ(ఆదివారం) జరిగిన మన్‌కీ బాత్ కార్యక్రమంలో తెలంగాణలోని డ్రోన్‌దీదీలను ప్రశంసించారు. సంగారెడ్డి జిల్లాలో మహిళలు డ్రోన్లతో వ్యవసాయం చేస్తున్నారని వివరించారు. గ్రామీణ మహిళలు డ్రోన్ ఆపరేటర్లుగా శిక్షణ తీసుకున్నారని చెప్పారు. పండ్ల తోటలపై పురుగు మందులు వాడటానికి డ్రోన్లను వినియోగించారని తెలిపారు. ఈ క్రమంలో డ్రోన్ దీదీలను స్కైవారియర్స్‌గా ప్రధాని మోదీ అభివర్ణించారు.

# నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిన భారత్

మొదటి పేజి తరువాయి



ఈ చారిత్రక విజయం ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వానికి, ఎన్డీయే ప్రభుత్వ ప్రగతిశీల పాలనకు నిదర్శనమని పవన్ కొనియాడారు. "గత దశాబ్ద కాలంగా ఎన్డీయే సుపరిపాలనతో భారత్ అనేక రంగాల్లో వృద్ధి సాధించింది. ఇది కేవలం ఆర్థిక విజయం మాత్రమే కాదు. ప్రపంచంలో నవభారత్‌కు పెరుగుతున్న ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తోంది. 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు, వికసిత్ భారత్-2047 వైపు నడిచేందుకు ఇది ఓ ముఖ్యమైన అడుగు" అని పవన్ కల్యాణ్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. అయితే ప్రపంచంలో జపాన్‌ను అధిగమించి భారత్ 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం వెల్లడించిన విషయం తెలిసిందే. దేశ స్థూల దేశీయోత్పత్తి 4 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవడంతో అమెరికా, చైనా, జర్మనీ తర్వాత స్థానంలో నిలిచిందన్నారు. 10వ నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రపంచ అస్థిరత, సవాళ్ల నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా కొనసాగుతూ ఒక మార్గదర్శిగా నిలుస్తోందని పేర్కొన్నారు. పెట్టుబడులకు గమ్యస్థానంగా దేశం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుండటంతో ఈ ఘనత సాధ్యమైందన్నారు. 3 ఏళ్లలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనున్నామని వెల్లడించారు.

# మలేషియా ఏజెంట్ మీద మన్ను వడ..!



ఆ మలేషియా ఏజెంట్ మీద మన్నువడా.. అన్ని నమ్మికొని వోయినందుకు నా బతుకు పెనం మీంచి పొయ్యిల వడ్డట్టయ్యింది. పొయ్యంటే మతికొచ్చింది, మలేషియాలోని మలాక సిటీనే నా ఇలాక. అక్కడ అల్యూమినియం కంపెనీల పన్జేసేటోన్ని. నేను పొయ్యి కింద మంటవెడ్తనే పైన అల్యూమినియం కరిగి నీళ్ల లెక్క అయ్యేది. పొయ్యి నుంచి అచ్చే శెకకు నేన్గూడ మాడి మసయ్యేటోన్ని. ఆ కంపెనీలనే బువ్వ దిని, ఆ కంపెనీలనే నిర్దవోయేటోన్ని. పొద్దుగాళ్ల వోవుడు, పొయ్యిల కొర్కాసులు ఎగదోసుడు, పొద్దూకి రూంకు వచ్చి ఇంత సల్లవడి నడుమాల్సుడు. రోజిదే పని.ఎప్పట్లెక్కనే ఆ రోజు గూడ అదే పనికి వొయిన. మజ్జాన్నం మూడు గొద్దున్నది. అక్కడి సీఐడీ పోలీసులట, మా కంపెనీల దొంగలు వడ్డట్టే ఉర్కచ్చిర్రు. ఏ మన కోసం గా పోలీసులెందుకస్తరని నా పని నేన్జేసుకుంటున్న. ఖతం రానే అచ్చిర్రు నా దగ్గరికి పోలీసులు. 'గురిజాల రాజేశ్వర్ నువ్వేనా' అని మలయి భాషలడిగిర్రు. 'నేనే' అన్జెప్పిన. అంతే..'పోదాం పా' టేషన్‌కు అని నన్ను వట్కపోయిర్రి. నేనేం దొంగతనం జెయ్యలె, లేకుంటే మలేషియా మనిషిని మర్డర్ జెయ్యలె. మరె, పోలీసులు నన్నెందుకు వట్కపోయిర్రో తెలుసా..? దొంగ వీసా మీద అక్కడ బతుకుతున్ననట. ఆ విషయం అప్పటిదాన్క నాగ్గూడ తెల్వదు. ఏజెంటును నమ్మికొని డబ్బు వేల రూపాలు ఆయన శేతిల వెడ్తే ఈ పనికి కుదిరిపిచ్చిండు. నేనేం జెప్పినా పోలీసులు ఇన్లేదు. వాళ్లనుకున్న పన్జేసిర్రు. ఆ రోజు నాత్రంతా పోలీస్టేషన్లనే పండుకున్న గనీ నిర్దవడితే ఒట్టు. నా పెండ్లాం సత్తవ్వ, కొడుకు వినయ్, బిడ్డ మానసలే గుర్తురావట్టిర్రు. 'మన కొడుక్కు పానం మంచిగలేదు, డాక్టర్లు ఆప్రీషన్ జేస్తనే మంచిదంటున్నరు', 'డాక్టర్లకన్న మనకెక్కువ ఎరుకనా? నేన్ పైసల్ పంపిస్తా, నువ్వేం రందివడకు. ముందుగాళ్ల వాన్నైతె దావకాన్ల షరీఖ్ జెయ్యి'మని అదేరోజు పొద్దున ఫోన్ల సత్తవ్వతోని జెప్పిన ముచ్చట యాదికొచ్చి కండ్ల పొంటి నీళ్లు వట వటా రాలవట్టినయి. నాత్రంత నిలవడ్డ కన్లు నిలవడ్డట్టే ఉన్నయి గని నిర్ద మాత్రం వట్టలె. కతం, తెల్లారనే తెల్లారె.. అరెస్టయిన ముచ్చట ఒక్కపారి ఫోన్జేసి చెప్తే మంచిగుండని పానం ఇంటిమొకాన గుంజింది. కనీ, మనకు ఫోన్ ఇచ్చేటోళ్లెవ్వల్లేరాయె! ఇంతల, దేవునిలెక్క రానే అచ్చిండు ఓ పెద్ద మనిషి. ఆ పెద్దాయన ఫోన్లకెల్లి వినయ్‌కి ఫోన్జేసిన. 'నాన్న.. ఇగో, ఇప్పుడే ఆప్రీషన్ రూంలకు వోతున్న' అని నా అరెస్టు ముచ్చట చెప్పకముందే వాడు, వాని గురించి చెప్పవట్టిండు. పోరడు బెంగటీలదిక్క అని 'ఏం గాదు బిడ్డ, ధైర్నంగుండు, ఫోన్ అమ్మకియ్యి'మన్న. ఫోన్దీసుకున్న సత్తవ్వకు.. 'నేను ఫోన్జేత్తలేనని రందివెట్టుకోకు, పోరగాండ్లు జాగర్త' అని నేను అరెస్టయిన ముచ్చట జెప్పిన. ఆ ఫోన్లనే ఏడ్వవట్టింది సత్తవ్వ. 'ఎహ్వో ఊకో.. ఏం గాదు, ఎందుకేడుస్తున్నవ్' అని ధైర్నం జెప్పంగనే పోలీసాయన అచ్చి ఫోన్ గుంజుకున్నడు. తీస్కపొయి లాకప్లేసిండు. మలేషియాల కేసు ఫైలయ్యేదాన్క లాకప్‌లేస్తరు. కేసు ఫైలయినంక జైలుకు పంపుతరు.

లాకప్ నుంచి కోర్టుకు, కోర్టు నుంచి లాకప్‌కు పోలీసులు పదిహేడు రోజులు తిప్పిర్రు. ఒక లాకప్‌ల ఎనిమిది మంది ఉంటరు. లాకప్ మొత్తం శిమ్మశీకటి, ఒగని భాష ఒగనికి రాదు. పదిహేడు రోజుల తర్వాత కేసు ఫైలైంది. మమ్మల్ని ఇడ్శిపెడ్తదనుకున్న కోర్టు జైలుకు పంపింది. అమ్మో%ొ% అసొంటి కట్టం పగోనిగ్గూడ రావద్దు. ఆ జైలు ఎట్లుంటదంటే..? కోళ్ల ఫారం కన్న అటీనముంటది. శిమ్మశీకటి, గొర్లను గదా ఏసినట్టు ఒక్క ఫారంల ఎనభై మందినేసిర్రు. తిండీ, గిండీ అన్ని అన్లనే. నీళ్ల లెక్క ఉండే సాస్‌తోని రోజుకు రెండు పూటల బువ్వ సగం కడుపుకే వెట్టిర్రు. అన్ల కొంచెం ఎక్కువ బలమున్నోడు పళ్లెం గుంజుకొని తిన్నా మనం జేసేదేం ఉండదు. నేనొక్కన్నే గాదు, మొత్తం ఆరుగురం, ఆర్నెళ్లు ఆ జైల్లనే గడిపినం. ఐదుగురం నిర్మల్ జిల్లా కడెం మండలం లింగాపూరోళ్లమైతే, పక్కూరు ఒకతనిది. నెల.. రెణ్నెళ్లు.. మూణ్నెళ్లు%ొ% చూసీ చూసీ మా ఇంటి ఆడోళ్ల కండ్లు కాయలు గాసినట్టున్నయి. ఊరి లీడర్లను వట్టుకొని రాష్ట్రంల ఉన్న కాంగ్రెస్ పార్టీ, సంటర్ల ఉన్న బీజేపీ నాయకుల సుట్టు తిరిగీ తిరిగీ కాళ్ల చెప్పులనరిగినయట గనీ, వాళ్ల కండ్లల్ల నీళ్లు మాత్రం కారుడాగలె. కాంగ్రెస్ మంత్రి సీతక్క, బీజేపీ ఎంపీ గోడం నగేశ్‌ల దగ్గరికి వొయి దరఖాస్తులు వెట్టుకుంటే, ఆ వార్త అన్ని పేపర్లల్ల అచ్చిందట గనీ, మేం మాత్రం మా ఇంటికి రాలె, మావోళ్లు మా కండ్లకు కనవడలె. ఇగ మా ఆడోళ్లకు వశపడక కేటీఆర్ సారైతనే మమ్మల్ని ఇంటికి తీస్కొస్తడని నమ్మి భూక్యా జాన్సన్ నాయక్ సార్ దగ్గర్కి వోయిర్రట. నాయక్ సార్ వీళ్లను కేటీఆర్ దగ్గర్కి తీస్కవోతే.. 'మీవోళ్లను తెలంగాణకు తీస్కచ్చే బాధ్యత నాది' అని కేటీఆర్ సార్ ఇమ్మతిచ్చిండట. ఆర్నెళ్లు జైళ్ల గడిపినందుకో, ఏమో నా ఆరోగ్యం మొత్తం కరాబైంది. ఓ రోజు పొద్దున్నుంచి వెడితే మజ్జాన్నం దాన్క ఒగ కక్కుడు గాదు. బీపీ 190 దాకా వెర్గింది. మా పనైపోయింది. ఇగ సచ్చుడే గావచ్చు. మమ్మల్ని మావోళ్లకన్న సూపెడుతరో, సూపెట్టరో అని రోజు కుమిలి కుమిలిపోతున్నం. ఇంతల.. 2025 మార్చి 5వ తారీఖు నాడు మలేషియా జైళ్ల ఉన్న మా దగ్గర్కి జాన్సన్ నాయక్ సారొచ్చిండు. ఆయనను సూడంగనే మా ఆరుగురికి దుక్కమాగలె. ఏడ్సుకుంటచ్చి అమాంతం ఆయన కాళ్ల మీద వడ్డం. 'రాజేశ్వరన్నా.. గిదేం పనే. మీరు గిట్లేదుస్తరా? మనకు కేటీఆర్ సారున్నడు. మిమ్మల్ని తెలంగాణకు తీస్కరమ్మని ఆయనే నన్ను మీ దగ్గర్కి తోలిండు' అని చెప్పవట్టిండు. పాపం నాయక్ సార్ మా కోసం మలేషియాకు నాలుగు మాట్ల అచ్చిండట. ఎవ్వల్ని కల్సిర్రో, ఎంత కర్సు వెట్టుకున్నరో మాకేం తెల్వదు. మేం మాత్రం 2025, ఏప్రిల్ 17 నాడు జైళ్లకెల్లి బైటికచ్చినం. 2025, మే 21 నాత్రి రెండు గంటలకు శంషాబాద్ ఏర్పోర్టుకు శేరుకున్నం. ఆ నాత్రి హొటళ్ల పండుకున్నం. సీన్ కట్‌జేస్తే.. మజ్జాన్నం ఒంటిగంట కొడుతున్నది. మా కారొచ్చి సక్కగ నందినగర్‌ల ఆగింది. మేం దిగంగనే నా పెండ్లాం పిల్లలొచ్చి మీదవడి ఒక్కటే ఏడ్సుడు. అందరం గల్సి కేటీఆర్ సార్ దగ్గర్కి వోయి రెండుజేతులా దండం బెట్టినం. కేటీఆర్ సార్ మమ్మల్ని గుండెలకత్తుకున్నడు. మా అవ్వతోడు జెప్తున్నా%ొ% మేం బతికి మళ్ల బట్టకడుతమని మాత్రం అనుకోలె. మాకు పునర్జన్మనిచ్చింది మాత్రం కేటీఆర్ సారే. అదే 2025, మే 21నాడు నాత్రి అందరికందరం ఇంటికి చేరుకున్నం.

# కల్వకుంట్ల కవిత సూచనలు శాస్త్రీయమైనవి, ఆలోచింపజేసేవి, ఆచరణీయమైనవి.



### కల్వకుంట్ల కవిత సూచనలు శాస్త్రీయమైనవి, ఆలోచింపజేసేవి, ఆచరణీయమైనవి.

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ప్రియ తనయ, ఎమ్మెల్సీ కవిత అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతం కావడం పెద్ద చర్చనీయాంశం అయ్యింది. ఆ లేఖాస్త్రంలో సంధించిన ప్రశ్నలు మాత్రం కండ్లలో కలకలాంటివి. నిజానికి ఇవి బాధ కలిగించినా, కంటిలోని మలినాలను తొలగించి కళ్లు శుభ్రం చేస్తాయి. కవిత తండ్రికి ప్రేమతో రాసిన లేఖలో ఉన్న ప్రశ్నలు కూడా దరిదాపుగా అలాంటివే. తండ్రి మీద ప్రేమతో డియర్ డాడీ! అని సంబోధిస్తూనే అనుకూల, ప్రతికూల అంశాలను లోతుగా తడమడంలో వెనకాడలేదు.

### ఉగ్రదాడుల్లో 20 వేల మంది భారతీయులు మృతి.. ఐరాసలో భారత ప్రతినిధి స్పష్టం

ఇటీవల ఆ పార్టీ రజతోత్సవం వేదిక మీద పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ప్రసంగం పైనే తన ఫోకస్ పెట్టారు. నాణానికి బొమ్మ, బొరుసు ఎలాగో నాయకత్వానికి అనుకూల, అననుకూల అం శాలేమిటో కూడా తేల్చి చెప్పడం భేషుగ్గా ఉన్నది. ప్రాంతీయ పార్టీలలో అధినాయకత్వానికి ఇలా చెప్పే స్వేచ్ఛ చాలా తక్కు వగా ఉంటుంది. పార్టీ అధ్యక్షుడి కూతురైనందువల్ల ఈ సాహసం చేయగలిగారు.. ఇది మరెవరి వల్లా అయ్యే పని కాదే మో? తమ పార్టీ లుకలుకలతో కుప్పకూలి పోకూడదనే రాజ కీయ పరిణితితో కవిత ఈ విధంగా లేఖ రాసినట్టు అర్థం అవుతుంది.

### దేశ రహస్యాలు అమ్మడం.. దేశ భద్రతకు ప్రమాదకరం!

### ప్రజాస్వామ్యం కొరవడిందంటూ..

ఇప్పటికిప్పుడు బీఆర్ఎస్ పార్టీలో అంత ప్రమాదకర పరిస్థితులు లేకపోయినా, అంతర్గత ప్రజాస్వామ్యం అయితే లేదనే విషయాన్ని చర్చకు తెచ్చారు. అధినాయకుడు కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడం, మామూలు నాయకులను కూడా కలవకపోవడం, ఎన్నికల సందర్భంగా, బహిరంగ సభ సమయంలో మాత్రమే ప్రజల్లోకి రావడం, పాత కాపులకే మళ్లీ అధికారాలు కట్టబెట్టడం, వారిపై ఉన్న వ్యతిరేకతను పరిగణలోకి తీసుకోకపోవడం సరైనది కాదన్నది కవిత చేసిన సూచనలలో ప్రధానమైనది. గత ఎన్నికల సమయంలో సిట్టింగులకే బీఫామ్‌లు ఇవ్వడంతో తీవ్ర వ్యతిరేకత ఉన్న స్థానాలు కోల్పోవలసి వచ్చింది. ఈ కారణంగా అధికారమే కోల్పోవలసి వచ్చింది. కొత్త నాయకత్వం పార్టీకి అందకుండా పోయింది. నిరంతరం పాతా కొత్త కలయికలతోనే ముందుకు సాగడం వల్ల సుదీర్ఘకాలం పార్టీని అధికార అందలం వైపు నడపడం, నిలబెట్టడం సాధ్యమవుతుంది. విపరీతమైన జన సమీకరణ చేసి కూడా కొన్ని అంశాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా వదిలి పెట్టడం వల్ల ప్రజలలోకి సరైన సందేశం వెళ్లలేదని కవిత గుర్తు చేశారు.

### అజ్ఞానాన్ని తరిమిన విజ్ఞాన సారథి ఇలాగే కొనసాగితే భవిష్యత్ కష్టమంటూ..

దళితులకు రిజర్వేషన్లు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై, బీసీ కోటా పెంపు తదితర అంశాలపై స్పష్టత ఇవ్వకపోవడం సరికాదనే భావనను కవిత వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ని దునుమాడిన చోట, కేంద్రంలోని బీజేపీపై సరైన విమర్శలు చేయకపోవడం తప్పుడు సంకేతాలు ఇచ్చింది. బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు ఉందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారానికి ఇది బలాన్ని ఇచ్చిందని నొక్కి వక్కాణించారు. సరైన రాజకీయ వైఖరి ప్రకటించని కారణంగానే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగోలా నెట్టుకొచ్చినా, పార్లమెంటు ఎన్నికలకు వచ్చేసరికి పార్టీ పూర్తిగా చతికిలపడి పోయిందన్నది నిష్ఠుర సత్యం. వీటిలో వేటినీ సరి చేసుకోకుండా ఇలాగే కొనసాగితే భవిష్యత్తు ఎన్నికలు కూడా ఇబ్బందులు కలిగిస్తాయి అన్నారు. రాబోయే కాలంలో ఎన్నికలను ఎదుర్కోవడం అంత ఆషామాషీ కాదని తేల్చి చెప్పారు. పార్టీ మొత్తం తానై నడుపుతున్న కేసీఆర్, ద్వితీయ శ్రేణి నాయకత్వంపై ఫోకస్ చేయకపోవడం వల్ల, ప్రత్యర్థి రాజకీయ పార్టీల తీరును ఎండ కట్టడంలో విఫలమవుతామన్న ఆమె సలహా పాటించదగ్గదే కాదు, అమలు చేయవలసింది కూడా.

### కార్మికులుగా గుర్తించకపోతే కోల్పోయే ప్రయోజనాలు..

### సభ విజయవంతమైనప్పటికీ..

పార్టీ అధ్యక్షుడి ప్రసంగంపై విమర్శలకే పరిమితం కాకుండా ప్రసంగంలోని గొప్పతనాన్ని కూడా కవిత హుందాగా వివరించారు. కగార్ వ్యతిరేక నినాదం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఫెయిల్ అయిందని మెప్పించే ప్రయత్నం, పహెల్గాం ఘటనపై మౌనం, రాష్ట్ర ప్రభుత్వ నేత పేరు రాకుండా మాట్లాడటం భేషుగ్గా ఉందని మెచ్చుకున్నారు. అయితే కేసీఆర్ ప్రసంగంలో ఉండే ఛలోక్తులు, వ్యంగ్యాలు, ప్రత్యర్థులపై వేసే చురకలు తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా సభ ఘనంగా జరగడం, భారీగా జనం తరలి రావడం చూస్తుంటే పార్టీకి జనంలో ఉన్న ఆదరణ ఇంకా ఏమాత్రం తగ్గలేదని స్పష్టమవుతుందని వివరించారు. అయితే శాసనమండలి సభ్యురాలిగా ఇంతటి వివరణతో కూడిన లేఖ రాయడం కానీ, సూచనలు చేయడం కానీ ఒక ప్రాంతీయ పార్టీలో సాధ్యం కాదు. కూతు రుగా అయితేనేమి, ఒక మహిళగా ఆ పార్టీలో డైనమిక్ లీడర్‌గా ఫోకస్ కావడం వల్ల తను ఈ సూచన చేయగలిగి ఉండవచ్చు. పార్టీ అధిష్టానానికి ఆత్మ విమర్శ చేసుకునే అవకాశాన్ని గుర్తు చేశారు..

### ఆమె సలహాలు పాటించదగ్గవే!

పార్టీని విజయపథంలో నడపాలంటే, అధికార అందలం చేజిక్కించుకోవాలంటే అధ్యక్షుడు నాయకత్వానికి, కార్యకర్తలకూ ఎప్పటికప్పుడు తగు సలహాలు ఇస్తూ, అప్రమత్తులను చేస్తూ సమన్వయంతో ముందుకు సాగాల్సి ఉంటుంది. పార్టీ పనితీరుపై నిరంతర పర్యవేక్షణ, సరైన శిక్షణలతోనే ఇది సాధ్యం. అందుకుగాను క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు నిర్మాణాలను బలోపేతం చేసుకోగలగాలి. గతంలో తాము చేసిన ప్రజోపయోగమైన పనులను ప్రజలకు నిరంతరం గుర్తు చేస్తుండాలి. ప్రత్యర్థుల బలహీనతలను, తప్పులను ఎప్పటికప్పుడు ఎండగట్టగలగాలి. ప్రత్యర్థి రాజకీయ పార్టీలను, వైఖరులను, పాలన లోపాలను వివరిస్తూ బలహీనపరచగల యం త్రాంగాన్ని తయారు చేసుకోవాలి. ఏ రాజకీయ పార్టీ బలోపేతానికైనా పనికివచ్చే, ఉపయోగపడే అంశాలివి. ఈ విషయాలన్నింటినీ కవిత చాలా సున్నితంగా తట్టి చూపారు. కేసీఆర్‌ని తన తండ్రి గానే కాక, పార్టీ అధ్యక్షులుగా భావించి ఆమె చేసిన సూచనలు శాస్త్రీయమైనవి. ఆలోచింపదగినవి. ఆచరించదగినవి.

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక



# సంపాదకీయం

## సమతా భావం సాకారమయ్యేదెన్నడు

'మీరు షెడ్యూల్డు కులానికి చెందిన వ్యక్తి అయినందుకు మిమ్మల్ని గౌరవించడం లేదు. మీరు దళితుడైనందువల్ల ఈ పదవి మీకు లభించలేదు. ప్రజాజీవనంలో ఎంతో అనుభవమున్న మీకున్న ప్రతిభ వల్లే మీకీ పదవి వచ్చింది' అని 1998లో తొలి దళిత స్పీకర్ అయిన జిఎంసి బాలయోగిని అభినందిస్తూ రిపబ్లికన్ పార్టీ వ్యవస్థాపకుడు రామకృష్ణ సూర్యభాను గవాయి లోక్‌సభలో చేసిన ప్రసంగం చరిత్రలో నిలిచిపోదగ్గది. గత వారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఆయన కుమారుడు జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) పదవికి పూర్తి అర్హుడు. తండ్రి వారసత్వంలో బౌద్ధమతస్తుడుగా కొనసాగుతున్న జస్టిస్ గవాయి జస్టిస్ కెజి బాలకృష్ణన్ తర్వాత 18 సంవత్సరాలకు సీజేఐ అయిన రెండో దళితుడు. తనకు అర్హతలు ఉన్నప్పటికీ దళితుడినైనందువల్లే ఈ పదవి దక్కిందని జస్టిస్ బిఆర్ గవాయి 2019లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎంపికైనప్పుడు అంగీకరించారంటే దేశంలో దళితులకు ప్రతి 10 ఏళ్లకో, 15 ఏళ్లకో ఏదో ఒక ఉన్నత పదవి ఇచ్చి కన్నీరు తుడవడం మన దేశంలో సాధారణమయిందని అర్థం చేసుకోవచ్చు. 'భారతదేశంలో ఒక వ్యక్తికి ఒక ఓటు మాత్రమే కాదు, ఒకే విలువ ఉండాలి' అని బాబాసాహెబ్ అంబేడ్కర్ చేసిన వ్యాఖ్యలు ఎప్పటికైనా నిజం అవుతాయని ఆర్ఎస్ గవాయి కలలు కన్నారు. కాని ఈ మాటలు ఇప్పట్లో నిజమయ్యే అవకాశాలు లేవని ఆయన కుమారుడు జస్టిస్ గవాయికి ఆదివారం నాడు మహారాష్ట్ర బార్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం జరిగిన తీరును బట్టి అర్థమైంది. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ముంబై పోలీసు కమిషనర్ వంటి ఉన్నతాధికారులే హాజరు కాలేదు. 'మహారాష్ట్రకు చెందిన ఒక వ్యక్తి సీజేఐ వంటి ఉన్నత పదవికి ఎంపికైన తర్వాత రాష్ట్రానికి తొలిసారి వచ్చినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం వారు ఈ కార్యక్రమానికి హాజరు కావాలి. నేను నాకు లభించాల్సిన గౌరవం గురించి మాట్లాడడం లేదు. ఒక రాజ్యాంగ వ్యవస్థ మరో రాజ్యాంగ వ్యవస్థకు ఇవ్వాల్సిన గౌరవం గురించి మాట్లాడుతున్నాను' అని ఆయన స్పష్టంగా చెప్పాల్సి రావడం విషాదకరం. ఇదే మహారాష్ట్రకు చెందిన జస్టిస్ డివై చంద్రచూడ్ సీజేఐ అయిన తర్వాత స్వరాష్ట్రానికి వెళ్లినప్పుడు ఇదే విధంగా ప్రోటోకాల్ ఉల్లంఘన ఎందుకు జరగలేదు? అత్యంత సంక్లిష్టమైన సమయంలో సీజేగా బాధ్యతలు చేపడుతున్న జస్టిస్ గవాయి కేవలం ఆరు నెలలే ఈ పదవిలో ఉంటున్నప్పటికీ తనదైన ముద్ర వేసే అవకాశాలు ఉన్నాయని ఆయన అనుసరిస్తున్న వైఖరిని బట్టి స్పష్టమవుతోంది. అంబేడ్కర్ అనుయాయుడుగా ఆయనతో పాటు బౌద్ధ మతాన్ని స్వీకరించిన ఆర్ఎస్ గవాయి కుమారుడైన జస్టిస్ గవాయిపై రాజ్యాంగాన్ని, సామాజిక న్యాయాన్ని పరిరక్షించాల్సిన గురుతర బాధ్యత ఉన్నది. ఆయన ఇచ్చే ప్రతి తీర్పును విమర్శకులు ఈ దృష్టితో చూసే అవకాశాలున్నాయి. ఎన్నికల బాండ్లను రాజ్యాంగ వ్యతిరేకమని ప్రకటించిన బెంచ్‌లో ఉన్న జస్టిస్ గవాయి ఎస్సీ ఎస్టీ వర్గీకరణను కూడా సమర్థించారు. మానవహక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ ఇచ్చినా, మోదీపై చేసిన వ్యాఖ్యల ఆధారంగా రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించడం సరైంది కాదని చెప్పినా, మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు ఢిల్లీ మద్యం కేసులో బెయిల్ ప్రసాదించినా, నేరస్తుల ఇళ్లను వారు నేరాలు చేశారన్న కారణంగా కూలగొట్టడం 'రూల్ ఆఫ్ లా' కు వ్యతిరేకమని ప్రకటించినా జస్టిస్ గవాయి తనదైన ప్రజాస్వామిక వైఖరిని ఇప్పటికే తన తీర్పుల ద్వారా స్పష్టం చేశారు. దేశంలో ప్రధాన న్యాయమూర్తి వంటి ఉన్నత పదవులు నిర్వహించడం అంత సులభం కాదు. ఉన్నత పదవుల్లో ఉన్న వారిని తమకు అనుకూలంగా ఉపయోగించుకోవడం కోసం రకరకాల శక్తులు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఈ క్రమంలో గత పది సంవత్సరాల్లో జస్టిస్ చంద్రచూడ్‌తో పాటు ఆయనకు ముందున్నవారిలో కొందరు సీజేఐలు కూడా వివాదాస్పదులయ్యారు. అయినా రాజకీయ నాయకులతో పోలిస్తే న్యాయవ్యవస్థలో వివాదాస్పదులైన వారి సంఖ్య తక్కువే. అత్యంత క్లిష్టమైన సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి అయిన తెలుగు వాడు జస్టిస్ రమణ తన పదవిని కత్తిమీద సాములా నిర్వహించినా ఆయనకు లభించినంత ప్రచారం, ఆదరణ మరే సీజేఐకి లభించలేదు. జస్టిస్ రమణకు ఉన్న జనాదరణ చూసిన తర్వాత అంతటి ఆదరణ తనకు లభిస్తుందా అన్న అనుమానం తనకు కలుగుతోందని ఆయన తర్వాత సీజేఐ అయిన జస్టిస్ లలిత్... జస్టిస్ రమణ వీడ్కోలు సందర్భంగా అన్నారు. ఇటీవల జస్టిస్ రమణ పుస్తకం 'నారెటివ్స్ ఆఫ్ బెంచ్ ఎ జడ్జి స్పీక్స్' అన్న పుస్తకాన్ని జస్టిస్ బిఆర్ గవాయి ఆవిష్కరించినప్పుడు సుప్రీంకోర్టు న్యాయమూర్తులే కాదు, దేశవ్యాప్తంగా పలు హైకోర్టుల న్యాయమూర్తులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో జస్టిస్ రమణ తన ఆదరణను ఏ మాత్రం కోల్పోలేదని అర్థమవుతోంది. న్యాయమూర్తులు ప్రజలకు దూరంగా ఒంటరిగా జీవించకూడదని, న్యాయవ్యవస్థ సామాన్యులకు అందుబాటులో ఉండాలని జస్టిస్ రమణ ఆశించారని, ఒకరకంగా జస్టిస్ రమణ 'ప్రజల న్యాయమూర్తి' అని జస్టిస్ బిఆర్ గవాయి ప్రశంసించారు. తాను, జస్టిస్ రమణ ఇద్దరం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చామని, కుటుంబంలో ఎవరూ న్యాయవాది కాకపోయినా తాము న్యాయవాద వృత్తి చేపట్టి అంచెలంచెలుగా పైకి ఎదిగామని ఆయన చెప్పారు. న్యాయవ్యవస్థను పటిష్ఠం చేయాలనే దీర్ఘకాలిక దృష్టితో జస్టిస్ రమణ పనిచేశారని, తాను ఆయన మార్గదర్శకత్వంలో నడుస్తానని జస్టిస్ గవాయి చెప్పడం గమనార్హం. జస్టిస్ రమణ హయాంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలకు చెందిన 9మంది న్యాయమూర్తులను నియమించారని, తొలిసారి సుప్రీంలో మూడోవంతు

# అఖిలపక్షం వేళ' అనైక్యత!



దేశం కోసం సమష్టిగా కదలాల్సిన సందర్భాల్లో సైతం కలవలేనంతగా అధికార విపక్షాలు ఎడ మొహం పెడమొహంగా మారాయి. పెహల్‌గామ్‌లో గత నెల 22న ఉగ్రవాదులు సాగించిన మారణ కాండ మొదలు మన ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్, ఈ నెల 10న కాల్పుల విరమణ, పాకిస్తాన్ దురాలోచనలూ వగైరా ప్రపంచానికి తెలియజెప్పేందుకు అధికార, విపక్ష ఎంపీలతో ఏర్పాటు చేసిన ఏడు అఖిలపక్ష బృందాల కూర్పు ప్రక్రియ వివాదాస్పదంగా మారటం దీన్ని చాటుతోంది. మన దేశంనుంచి సమష్టి స్వరం వినబడితే దాని ప్రభావం వేరుగా వుంటుంది. పాకిస్తాన్ సైతం ఇదే తరహాలో అఖిలపక్ష ప్రతినిధి బృందాలను పంపటానికి సన్నాహాలు చేసుకుంటున్నది. కనీసం ఇందుకోసమైనా విభేదాలు పక్కనబెట్టి ఒక్కటై నిలబడదామన్న స్పృహ అటూ ఇటూ కరువవుతోంది. ఏ దేశంలోనూ ఇలా వుండదు. అమెరికాలో ప్రపంచ వాణిజ్య కేంద్రం (డబ్ల్యూటీసీ)పై ఉగ్రదాడి మొదలు ఇందుకు ఎన్నయినా ఉదాహరణలివ్వొచ్చు. 'ఉగ్రవాదంపై యుద్ధం' పేరుతో అమెరికా అఫ్గాన్‌ను వల్లకాడు చేసింది. చివరకు ఒరిగిందేమీ లేదు. అఫ్గాన్‌నుంచి అవమానకరంగా నిష్క్రమించాల్సి వచ్చింది. అయినా అక్కడి విపక్షం మౌనంగా ఉండిపోయింది. కానీ ఇక్కడలా కాదు. యూపీఏ హయాంలో ముంబైపై ఉగ్రదాడి, దానికి వెనకాముందూ జరిగిన అనేకానేక ఉదంతాల్లో మన దేశంలో అధికార పక్షంపై విపక్షం విరుచుకుపడటం, యక్షప్రశ్నలు వేసి ఇరుకున పడేసే ప్రయత్నం చేయటం రివాజుగా మారింది. యూపీఏ హయాంలో బీజేపీ విపక్షంలోవుండి ఏం చేసేదో, ఇప్పుడు కాంగ్రెస్ సైతం ఆ పనే చేస్తోంది. పుల్వామా ఉగ్రదాడి సమయంలో మరీ దారుణం. జవాన్ల త్యాగాలూ, వారు దెబ్బకు దెబ్బ తీసిన వైనమూ 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో చర్చనీయాంశంగా మారటం ఆశ్చర్యపరిచింది. ఈ ఉదంతాలను బీజేపీ తనకను కూలంగా మలుచుకునే ప్రయత్నం చేయగా, ప్రభుత్వ వైఫల్యంపై విపక్షం చాటింపు వేసింది. అయితే మన దేశంలోనూ ఒకప్పుడు అధికార, విపక్షాలు కలిసికట్టుగా పనిచేసిన ఉదంతాలు లేకపోలేదు. ఇందుకోసం ఎన్నడో 1971 నాటి భారత్%-%పాక్ యుద్ధం వరకూ పోనవసరం లేదు. 1994లో కశ్మీర్‌పై భారత్ వైఖరిని వివరించటానికి నాటి ప్రధాని పీవీ నరసింహారావు రూపొందించిన అఖిలపక్ష బృందానికి నేతృత్వం వహించింది అప్పటి విపక్ష నేత అటల్ బిహారీ వాజపేయి! పాతికేళ్ల క్రితం కార్గిల్ యుద్ధ సమయంలో నాటి బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమూ, కాంగ్రెస్‌తోసహా విపక్షాలూ దేశభద్రత కోసం కలిసికట్టుగా పనిచేశాయి. కానీ ఇప్పుడెందుకు పరస్పరం తప్పులు వెదుక్కొనే తాపత్రయాన్ని ప్రదర్శిస్తున్నట్టు? దేశంలో తక్షణం వచ్చే ఎన్నికలేమీ లేవు. అయినా పెహల్‌గామ్‌ను రాజకీయంగా వినియోగించుకోవటానికి అటూ ఇటూ పోటీపడుతున్నారు. త్రివిధ దళాల అధికార ప్రతినిధులు చెప్పేవరకూ ఆగకుండా ఇష్టానుసారం ఉన్నవీ లేనివీ ప్రచారం చేసి, విపక్షాలను పాకిస్తాన్ అనుకూలురుగా, దేశద్రోహులుగా చూపటానికి బీజేపీ శ్రేణులూ, సాను భూతిపరులూ చేయని ప్రయత్నం లేదు. తొలి ప్రధాని నెహ్రూ ఉదారంగా పాకిస్తాన్‌కు నదీజలాలు, భారీయెత్తున సొమ్ము కట్టబెట్టారని బీజేపీ నేతలు ఇంకా ఆరోపణలు గుప్పిస్తూనే వున్నారు. ఒకపక్క అఖిలపక్షాన్ని పంపుతూ మాట్లాడాల్సిన మాటలేనా ఇవి? వీటిని ఎలా ఎదుర్కొనాలో తెలియక ఇష్టానుసారం మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు చులకనవుతున్నారు. యుద్ధ విమానాలు ఎన్ని కూలాయి... మనవైపు జరిగిన నష్టమెంత అంటూ రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. ఇవి అడగకూడని ప్రశ్నలేమీ కాదు... కానీ అందుకు తగిన వేదికను ఎంచుకోవాలని కూడా ఆయనకు తోచదు. ఇంతకూ అఖిలపక్ష బృందాల కూర్పుపై ఇంత వివాదం ఎందుకొచ్చినట్టు? విపక్షాలను విశ్వా సంలోకి తీసుకుని, వారు పంపిన పేర్లనుంచి ఎంపికచేసే కనీస మర్యాద అధికార పక్షం పాటించివుంటే సమస్య తలెత్తేది కాదు. విపక్షానికి ఆలోచించే శక్తిసామర్థ్యాలు లేవన్నట్టు సర్కారు ప్రవర్తించింది. కాంగ్రెస్ పార్టీ నలుగురు సభ్యుల పేర్లు పంపితే వారిలో ఒక్కరినే ఎంపిక చేసింది. పోనీ సర్కారు ఎంచుకున్నది కూడా సమర్థుల్నే కదా అనే సర్దుబాటు ధోరణి కాంగ్రెస్‌కు లేదు. అసలు ఆ పార్టీ నుంచి వెళ్లిన జాబితాలో సల్మాన్ ఖుర్షీద్, శశిథరూర్, మనీష్ తివారీ తదితరుల పేర్లు ఎందుకు లేకుండా పోయినట్టు? సీనియర్ నేత ఖుర్షీద్‌ను ఎంపిక చేసిన ప్రభుత్వం తీరా ఆయన సీనియారి టీని కాదని జేడీ(యూ) నేత సంజయ్ ఝాకు సారథ్య బాధ్యతలు ఎందుకిచ్చినట్టు? సమష్టి స్వరం వినబడాల్సిన ఈ సమయంలో ఇన్ని లుకలుకలుండటం మంచిదేనా? ఇంత రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ చివరకు ఈ వివాదాన్ని పొడిగించదల్చుకోలేదని చేతులెత్తేసింది. కానీ ఎప్పుడూ వీరంగం వేసే అలవాటున్న తృణమూల్ మాత్రం ప్రభుత్వం ఎంపిక చేసిన సభ్యుణ్ణి తప్పుకోమని చెప్పింది. దాంతో ప్రభుత్వం తగ్గి ఆ పార్టీ అధినేత మమతా బెనర్జీ సూచించిన నేతకు స్థానం కల్పించింది. అఖిలపక్షం పంపటంలోని ఉద్దేశమే సమష్టితత్వాన్ని, ఈ దేశ సంకల్పాన్ని, పాకిస్తాన్ కుయుక్తులను చాటడానికైనప్పుడు సభ్యుల ఎంపిక వివాదాస్పదం కాకుండా ప్రభుత్వం చూడాల్సింది. ఈమధ్య ఆపరేషన్ సిందూర్ మొదలుకొని పార్టీ వైఖరికి భిన్నంగా పలు ప్రకటనలిస్తూ సంచలనం సృష్టిస్తున్న శశిథరూర్‌ను కాంగ్రెస్ ఎంపిక చేయకపోవటాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ ఆయన్ను ఏరికోరి ఎంపిక చేయటం కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టడానికేనన్న విషయంలో ఎవరికీ సందేహం అక్కర్లేదు. ఏదేమైనా ఇలాంటి సంక్షోభ సమయాల్లో అవసరమైన సంయమనం, హుందాతనం ఇరువైపులా కనబడకపోవటం దురదృష్టకరం

# విశ్వ వేదికలపై తెలంగాణ తేజం



రాజకీయ నాయకులపై విశ్వాసం కలిగేది వారికి ఉన్న పదవితో కాదు, వాళ్లు చేసే పనులతో. ముమ్మాటికీ ఇదే నిజమని నిరూపిస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్). గత కొన్నేండ్లుగా అంతర్జాతీయంగా ఆయనకు లభిస్తున్న గౌరవమే అందుకు తార్కాణం. ప్రపంచస్థాయి వేదికల నుంచి కేటీఆర్‌కు వరుసగా ఆహ్వానాలు అందుతున్నాయి. గ్లోబల్ ఫోరమ్‌లకు ఆహ్వానితుడిగా ఆయన ఎంపికవుతున్నారు. తద్వారా తెలంగాణ అభివృద్ధి నమూనాను ప్రపంచం ముందుంచే అవకాశాన్ని ఆయన తరచూ పొందుతున్నారు. ఆయన తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ రంగంలో ప్రపంచహబ్‌గా తీర్చిదిద్దారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అమెరికా, యూరప్, మధ్యప్రాచ్య దేశాలు, ఆసియా పర్యటనల ద్వారా కేటీఆర్ విదేశీ పెట్టుబడులను ఆకర్షించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ కంపెనీలకు నూతన గమ్యంగా మార్చారు. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) వంటి అంతర్జాతీయ సదసుల్లో పాల్గొనడం ద్వారా తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారు. అంతేకాదు, తద్వారా దేశానికీ పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారు. అయితే, తాజాగా కేటీఆర్ మరో అంతర్జాతీయ ఆహ్వానాన్ని అందుకోవడం ముదావహం. లండన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ప్రముఖ 'ఆటోమొబైల్-ఇంజినీరింగ్ సర్వీసెస్ సంస్థ ప్రాగ్మాటిక్ డిజైన్ సొల్యూషన్స్ లిమిటెడ్' యూకేలోని వార్విక్ టెక్నాలజీ పార్క్‌లో ఏర్పాటుచేసిన తమ నూతన కేంద్రాన్ని ప్రారంభించవలందిగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. ఈ నెల 30వ తేదీన ఆయన ఈ కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏర్పాటుచేసిన ప్రముఖ కంపెనీ కేంద్రాన్ని కేటీఆర్ ప్రారంభించనుండటం తెలంగాణకు గర్వకారణం. తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ, ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్‌లో అగ్రగామిగా తీర్చిదిద్దిన కేటీఆర్ నాయకత్వాన్ని గుర్తించిన పీడీఎస్ఎల్ తమ ఇన్నోవేషన్ కేంద్రాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించుకోవడం గర్వకారణంగా భావిస్తున్నది. ఇదిలా ఉంటే, తెలంగాణకు చెందిన వ్యక్తికి ఈ గౌరవం దక్కడం రాష్ట్రానికి గర్వకారణం అని తెలంగాణవాదులు భావిస్తున్నారు. కేటీఆర్‌కు ఇటీవల మరో అంతర్జాతీయ గౌరవం లభించింది. ఇంగ్లండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో జూన్ 20, 21 తేదీల్లో నిర్వహించనున్న 'ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్-2025' సదస్సుకు ఆయనను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ ఫోరమ్ యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతిపెద్ద వేదికగా గుర్తింపు పొందింది. కేటీఆర్ అనుభవాలు, ఆలోచనలు ఈ సదస్సులో పాల్గొనేవారికి ప్రేరణగా నిలుస్తాయని ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ సేఠి చెప్పడం విశేషం. గత అసెంబ్లీ ఎన్నికలతో తెలంగాణలో రాజకీయ పరిస్థితులు మారాయి. తెలంగాణలో నాయకత్వం మారింది. అయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ఐటీ, పారిశ్రామికరంగాల్లో కేటీఆర్ చేసిన అవిరళ కృషికి గాను ఇప్పటికీ అంతర్జాతీయంగా ఆయనకు ఆహ్వానాలు అందుతున్నాయి. ఇది ఆయన ప్రతిభకు, దూరదృష్టికి దక్కిన గౌరవంగానే భావించాలి. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతున్నది. ఐటీ, పరిశ్రమల శాఖలకు మంత్రులుఉన్నారు. అయినా వారిని కాదని, విదేశీ పారిశ్రామిక దిగ్గజాలు, పలు సంస్థలు కేటీఆర్‌ను విశ్వసించడం ఆయన పనితనానికి, నిజాయితీకి, నిబద్ధతకు నిదర్శనం. ఇలాంటి ఆహ్వానాలు అధికారంలో ఉన్నప్పుడు అందుకోవడం సర్వసాధారణమే. కానీ, అధికారంలో లేకున్నా ఆయా సంస్థలు కేటీఆర్ వాక్చాతుర్యాన్ని ప్రపంచ వేదికలపై వినాలనుకోవడం కేటీఆర్ ప్రతిభను తెలియజేస్తున్నది. ప్రపంచ ఆర్థిక వేదిక, ఇతర గ్లోబల్ ఇండస్ట్రీ కార్యక్రమాలకు కేటీఆర్‌కు ఆహ్వానాలు రావడం%తా% తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి చర్యలు ఇంకా గ్లోబల్ వ్యాపారవర్గాల్లో ప్రేరణగా నిలుస్తున్నాయని చెప్పేందుకు ఉదాహరణలుగా మనం చెప్పవచ్చు. ఇటీవల జెనీవా, లండన్, సింగపూర్ వంటి నగరాల్లో నిర్వహించిన పారిశ్రామిక సదస్సుల్లో కేటీఆర్ ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొన్నారు. ఆయా దేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపారు. తెలంగాణ నమూనా గురించి ఆయా వేదికలపై కేటీఆర్ ప్రస్తావించారు. తెలంగాణలో ఆయన చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రపంచస్థాయి పారిశ్రామిక పార్కుల అభివృద్ధిపై ఉన్న దృష్టిని విదేశీ పరిశ్రమలు గుర్తించాయి. అందుకే యూకేలోని ఈ ప్రఖ్యాత కంపెనీ తమ తాజా సంస్థ ప్రారంభోత్సవానికి కేటీఆర్‌ను ఆహ్వానించిందని చెప్పవచ్చు. అంతేకాదు, 2022 లోనూ స్విట్జర్లాండ్ డబ్ల్యూఈఎఫ్ సదస్సులో తెలంగాణ ప్రతినిధిగా కేటీఆర్ హాజరయ్యారు. ఆ వేదికగా కేటీఆర్ ప్రసంగంపై అంతర్జాతీయ మీడియా స్పందించింది. దీంతో వివిధ కంపెనీల ప్రతినిధులతో వాణిజ్య సంబంధాలు ఏర్పడ్డాయి. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు ఒక నాయకునిలో ఉన్న గ్లోబల్ విజన్‌ను బయటపెట్టాయి. కేటీఆర్‌ను ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా, అభివృద్ధి కాముకుడిగా యావత్ ప్రపంచం చూస్తున్నది. అందుకే ఇలాంటి సదస్సులు కేటీఆర్‌ను ప్రత్యేకంగా చూస్తున్నాయి. తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ పాత్ర ఈ ఆహ్వానాల ద్వారా మరింత దృఢమవుతున్నదనడంలో సందేహం లేదు. సాధారణంగా అధికారం కోల్పోయిన తర్వాత చాలామంది నాయకులు కనుమరుగవుతారు. కానీ, కేటీఆర్ మాత్రం అలాంటి నాయకులతో జతకలవడం లేదు. కేటీఆర్ నాయకత్వాన్ని యావత్ ప్రపంచం గుర్తిస్తున్నదనడానికి, కేటీఆర్ తెలంగాణ భవిష్యత్తు నాయకుడు అనడానికి ఇది నిదర్శనం. రాజకీయ పరిభాషలో 'అధికారమే శక్తి' అని చాలామంది భావిస్తారు. కానీ, అది అబద్ధమని, అధికారం లేకపోయినా విశ్వవేదికల విశ్వాసాన్ని చూరగొనవచ్చునని కేటీఆర్ నిరూపిస్తున్నారు.

# అడుసు తొక్కనేల.. కాలు కడుగనేల?



తొక్కడం ఎందుకు.. కడిగే ప్రయత్నం చేయడం దేనికి? తొక్కిన తర్వాత అంటకుండా ఉంటుందా.. కడిగినా మరకలు కనిపించకుండా పోతాయా? తొక్కేముందే ఆలోచించాలి.. తొక్కిఅడుసు తొక్కనేల.. కాలు కడుగనేల? న తర్వాత ఆలోచించాల్సిన అవసరం ఏ మాత్రం అక్కర్లే. కీర్తికిమరకలంటిస్తానంటే అపకీర్తి మూటగట్టుకోవాల్సిన పరిస్థితే. అపకీర్తిని అపరకీర్తిగా భావిస్తానంటే చరిత్రహీనమే. అతిథిదేవో భవఅన్న ఆదర్శ జీవనం నాది. తల్లిదండ్రుల తర్వాత అంతటి గౌరవం అతడికి. అలాంటివారికి మర్యాద చేస్తే తప్పుబట్టే అవకాశమే లేదు. కానీ, తలవంచే మాదిరి మర్యాదను అప్పగిస్తానంటేనే తప్పక తప్పుబట్టాల్సిందే. తరాల ముందు వంచుకు నిలబడాల్సిందే. విమర్శకు సహనం ఉంటుంది.. పొగడ్తకు హద్దుంటుంది. శృతిమించనంత వరకు ఏదైనా ఇంపే.. పరిధులు దాటితే ముమ్మాటికీ కంపే. చేసింది తప్పని ఎవరూ తేల్చాల్సిన అవసరం లేదు. చెప్పాల్సిన అవసరం అంతకన్నా లేదు. జరిగిన దానిని దిద్దుకునే యత్నం చేస్తే సర్లే అనుకుంటారు గానీ, పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్టుగా చేసిందే చట్టం.. నడిచిందే మార్గం అన్నట్టుగా వ్యవహరిస్తే కీర్తి మూటగట్టుకోవడం ఏమో గానీ, అపకీర్తిని మోయాల్సిన అవశ్యం ఏర్పడుతుంది. చెంబివ్వడం వేరు, చెంబులో నీళ్లు నింపి అందివ్వడం వేరు. నీళ్లను చెంబుతో ఒలకబోస్తూ తడపడం ఇంకా వేరు. సాక్షిభూతాలుగా దృశ్యాలు కనిపిస్తున్నా దబాయింపులకు దిగడం దౌర్భాగ్యంగానే పరిగణించాల్సిందే. నీళ్లిస్తే తప్పనే సమాజమే కాదిది. తుడిచేందుకు తువాలు ఇస్తే గర్వంగా భావించే తాలూకిది. వచ్చినవారు అతిథులు కానే కాదు.. ముమ్ముందు మాట్లాడుకోవచ్చు గానీ, ప్రస్తుతానికి వారితో ఒనగూడే విషయమై స్పష్టతే లేదు. ఇంటికొచ్చినవారు అతిథులే అనుకోవడం సరే గానీ, వచ్చిన ప్రతి ఒక్కరూ అతిథులే అనడం సరికాదు. వచ్చినవారికి కడుపు నింపడంలో తప్పు లేదు.. తప్పు కానే కాదు. కానీ, సంప్రదాయాలు మరిచి వచ్చినవారి ముందు సాగిలపడేలా వ్యూహరచన చేసిన తీరే బాధాకరం. ఆలోచన ఎవరిదో, అనుకరణ మరెవరో గానీ, ఆడపడుచులతో పాదాలపై నీళ్లు పోయిస్తూ తుడుచుకునేందుకు తువాలు అందిస్తున్న తీరు, అందునా స్వయంగా తుడుస్తున్న తీరు హేయం. అడుసు తొక్కనేల.. కాలు కడుగనేల..? చూడకుండా కాలేస్తే చూసీచూడనట్టుగానే వ్యవహరించేవారేమో గానీ, చూసి మరీ కార్యానికి శ్రీకారం చుడితే బానిసత్వపు బీజాలకు ప్రేరణగా భావించాలా.. బరితెగింపు కార్యానికి గిరిగీసిన తీరు అనాలా? వాదనలు అక్కర్లేదు.. ప్రతివాదనలకు తావులేదు. కాళ్లకు నీళ్లివడం వేరు, కాళ్లు కడిగి తుడవడం మరింకా వేరు. తప్పొప్పులు.. మానమర్యాదలు.. సమయాన్ని బట్టి, సందర్భాన్ని అనుసరించి స్వీకరణ, సమర్పణలు జరగాలే తప్ప అసందర్భంగా, అన్యాక్రాంతంగా అన్నీ చేస్తానంటే అపహాస్యం తథ్యం, అపకీర్తి నిత్యకృత్యం. కాకతీయ రాజుల పాలనాసామర్థ్యం, కళాఖండాల సృష్టిని పెంచిపోషించిన ఔన్నత్యం, శత్రుమూకలపై ప్రదర్శించే పౌరుషం, ప్రజల జీవన విధానం, నరనరాన జనం జీర్ణించుకున్నపట్టుదల, పౌరుషాల గురించి ఎంత చెప్పినా తక్కువే. మాటకోసం ప్రాణాలైన వదులుకునే మడమతిప్పని తనం ప్రాంతవాసుల సొంతం. అతిథులను గౌరవించాలన్నా, మర్యాదలు ఇచ్చిపుచ్చుకోవాలన్నా ఓరుగల్లు బిడ్డల తర్వాతే ఎవరైనా. ఈ విషయాలను ప్రకటించడంలో అతిశయోక్తి కాదు, అతి అస్సలే లేదు. మంచికి తలవంచే తీరు, చెడు ఎదురైతే నిలదీసే ధైర్యశాలురు. రామప్ప ఓ కీర్తి కిరీటం. చరిత్రను సమస్తులకు బోధిస్తూ, ప్రత్యక్షులకు కంటికింపుగా కనిపిస్తూ తన స్థాయిని విశ్వవ్యాప్తంగా నిలుపుకొంటున్న అత్యద్భుతం. పేరు వింటేనే ఓ మధురం, కళారూపు చూస్తే మహదానందం. భంగిమల భవితవ్యం తేల్చడానికి, శిల్పాల సౌందర్యం తరచిచూడటానికి.. ఎంతకీ అంతుచిక్కనిదిగానే ఉంది, ఎప్పటికీ తేలని మహా రహస్యంగానే మారింది. ఒళ్లంతా కళ్లు చేసుకొని చూసినా, అణువణువు తడిమినా అర్థంగాని విషయాలెన్నో.. ఆ మాటకొస్తే విశేషాలు లెక్కకు మిక్కిలి. కట్టడమే ఓ మిస్టరీ. ఇసుకలో పేర్చిన కూర్పు.. ఎక్కడా కించిత్ వంకపెట్టడానికి కూడా అవకాశం కల్పించని కళాకారుల నైపుణ్యం.. శతాబ్దాలు గడిచినా చెక్కుచెదరని నిర్మాణ కౌశలం.. అన్నీ వింతలే, ఎన్నెన్నో ప్రత్యేక తీరుతెన్నులు. చరిత్ర గురించి, వీరనారీత్వం గురించి చెప్పడం మళ్లీ మళ్లీ వల్లె వేయడమే. తెలంగాణ బిడ్డ తెగిస్తే ఏం జరిగిందో మేడారానికి తెలుసు, ఐలమ్మ వారసులకు ఎరుక, బతుకు లేదని పాతేయాలని చూసినా ప్రపంచమంతా చుట్టొచ్చిన బతుకమ్మకు అంతకుమించి తెలుసు. గతం ఇంతకన్నా ఎంతో మధురం, మరెంతో ఘనం. అంతెందుకు మొన్నటిమొన్న కిరణుడు హెలీకాప్టర్ దిగీదిగంగానే రాళ్లిసిరిన రాయినిగూడెం, కుర్చీ నుంచి రోశయ్యను కదలకుండా చేసిన విధానం, అహంకారపు ఆంధ్రా పెత్తందారీని అడుగడుగునా నిలువరించిన పౌరుషపు నేలగా దీన్ని సమస్త జగత్తు చూసినదే. ఇంటికొచ్చిన అతిథులను కడుపునిండా సత్కరించి సాగనంపే సంప్రదాయం తెలంగాణ సొంతం. మర్యాద ఇచ్చిపుచ్చుకోవడంలో ఈ ప్రాంత ప్రజల తర్వాతే ఎవరైనా, ఎంతటి వారైనా. అంతటి ఘనకీర్తిని కాళ్లబేరానికి పెడితే చరిత్ర క్షమిస్తుందా.. తరాలు అంత తేలిగ్గా మర్చిపోతాయనుకోవాలా? పాలన- పథకాలు, మంచి-చెడు, రాజకీయం- రాజసం, వాదనలు- వితండవాదాలు, ఆరోపణలు- ప్రత్యారోపణలు, దుమ్మెత్తిపోసుకోవడం- ఒళ్లంతా పూసుకోవడం, అధికారం-ప్రతిపక్షం, ఇంటా-బయట.. ఇలా మనకు మనంగా ఎన్నైనా భరిస్తాం. ఇంట్లో ఎన్ని లొల్లులున్నా బయటకు మాత్రం ఒక్కటిగానే అనే తీరుకు పేటెంట్ మనమే. పరాయి ముందు అంతా ఒక్కటనే బడాయి చూపాల్సిందే, చూపుతున్నాం, చూపుతాం కూడా. కానీ, కాళ్లబేరానికి పెట్టి, త్యాగజీవి ఔన్నత్యాన్ని తాకట్టు పెడతానంటే ఇంటివాడైనా మంట్లె గలిపే రక్తం ఇక్కడి సొంతమే. రామలింగేశ్వరుడి సాక్షిగా హేమాహేమీల సౌజన్యంలో అందాల ఆరబోతకు వచ్చిన అతివలకు అతిథి మర్యాదల్లో సాష్టాంగపడిన తీరుకు సమస్తులు

# కడపలో పూర్తిస్థాయిలో హజ్ హౌస్ ఏర్పాటు చేయాలి

## రాయలసీమలో యునాని వైద్య కళాశాల ఏర్పాటు చేయాలి

## ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సామాజిక కార్యకర్త సలావుద్దీన్



కడప (**కదిలించే వార్త**) **మే 25:** కడపలో పూర్తిస్థాయిలో హజ్ హౌస్ ప్రారంభించి ఏడాది నుంచి హజ్ హౌస్ కష్టం క్లియరెన్స్ యొక్క ప్రత్యక్ష ఎంబార్ కిషన్ పాయింటును నిర్వహించి సౌకర్యాలను కల్పించాలని ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సామాజిక కార్యకర్త సయ్యద్ సలావుద్దీన్ పేర్కొన్నారు. ఆదివారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు కడపలో హజ్ హౌస్ ఏర్పాటు చేశారన్నారు. అందులో సివిల్ పనులు పూర్తి కాలేదని అవి పూర్తి చేసి రాయలసీమ హాజీలను ఉపయోగకరంగా చేయాలని కోరారు. రాయచోటిలో దాదాపు పది ఎకరాలలో విస్తీర్ణం గా ఉన్న యునాని మెడికల్ కాలేజీని రెవిన్యూ శాఖ తగిన విధానంతో కేటాయించాలని మునిసిపల్ ఆమోదం కూడా పరిగె పడిందన్నారు. కానీ దురదృష్టావత్తు అది ప్రారంభం కాలేదు అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత విద్య ఇతర సంస్థల కేటాయింపులో జాప్యం ఏపీకి అన్యాయం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఒకే ఒక ప్రభుత్వం యునామి వైద్య కళాశాలలో ఆసుపత్రి ఇప్పుడు తెలంగాణలో ఉన్న యునాని ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు కూడా చాలా ప్రభావితమయ్యారన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ యునాని వైద్య సంస్థల పునరావృత్తం చేసి శిథిలావస్థకు చేరుకున్నదని తెలిపారు. కొత్త యునాని స్థాపనకు 50 కోట్ల సహాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందన్నారు. ఆయుష్ యునాని ఇప్పటికే కమిషన్ ద్వారా ఏపీ రాష్ట్రం నుంచి తగిన ప్రతిపాదన కోసం వేచి ఉందన్నారు. ఇది సులభంగా చేపట్టొచ్చే అన్నారు. ముఖ్యమంత్రి ఆరోగ్య శాఖ మంత్రి టిడిపి రాయలసీమ నాయకులను మేము కూడా అభ్యర్థిస్తున్నామన్నారు. కడుపలో జరగబోయే మహానాడు కార్యక్రమంలో పేద ప్రజల ప్రయోజనాల కోసం న్యాయమైన డిమాండ్లను పరిగణించాలని ప్రత్యేకంగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఖాలీముల్లా, నవాజుల తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులు జరిగే మహానాడును విజయవంతం చేయాలి

## నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎగువ గడ్డ రంగయ్య



కడప (**కదిలించే వార్త**) **మే 25:** కడపలో జరిగే 27 28 29 తేదీలలో జరుగు మహానాడును నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారుల సంఘం కమిటీ తరపున అందరూ కలిసికట్టుగా జిల్లా నలుమూలల నుంచి వచ్చి విజయవంతం చేయాలని నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎగువగడ్డ రంగయ్య తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారులకు స్థలం కేటాయించి శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పి చేయకపోవడంతో మేమంతా కలిసి కడప ఎమ్మెల్యేగా మాధవి రెడ్డిని గెలుపుకు మా వంతు కృషి చేసి గెలిపించుకున్నామన్నారు. కడప జిల్లాలో మహానాడు ను జరుపుటకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి లు ఒప్పించి మూడు రోజుల పసుపు పండగగా మహానాడు ను జరుపుటకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీతోనే మనకు మేలు జరుగుతుంది రాష్ట్రంలో జిల్లాకు నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారుల శిక్షణ కేంద్రం ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు మంత్రి లోకేష్ కు ఏర్పాటు చేయాలని శ్రీనివాస్ రెడ్డిని మాధవి రెడ్డిని కోరారు. ఈ మూడు రోజులు జరిగే మహానాడుకు మా నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని ఒక పండుగ జరిగేటట్లు మా వంతు కృషి చేస్తామన్నారు.

# మంద కృష్ణ మాదిగను విమర్శిస్తే ఉపేక్షించేది లేదు

## ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అరిశం స్వామి



ఆత్మకూర్ (**కదిలించే వార్త**) **మే 25:** పద్మ శ్రీ అవార్డు గ్రహిత, పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి విజయం సాధించిన, 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటంచేసి ఎస్సి వర్గీకరణ సాదించిన, ఎస్సి లలో ఉన్నటువంటి 59 కులాలకు న్యాయపరంగా రావలసిన రిజర్వేషన్ ఫలాలను ఎన్నో ప్రభుత్వాలతో కొట్లాడి సాదించడం లో కృతకృత్యుడైనా మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగను సామాజిక స్పృహ లేని అవివేకులు, లంపెన్ గ్యాంగులు, మేదావులం అని చెప్పుకుంటూ తిరిగే కుహనా సంస్కారుల కుట్రలకు లోబడి విషప్రచారానికి దిగుతున్నారు. కృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి సాదించిన వర్గీకరణ మీద ఈర్ష్య, విషం కక్కుతున్న కొందరు మూర్ఖుల మాటలు నమ్మి మంద కృష్ణ పై అంతర్గతంగా విమర్శలు చేస్తున్న వారిని యావత్ మాదిగ జాతి చూసి ఊరుకోదు. మాదిగ జాతిలో పుట్టి మాదిగలనే విమర్శించడం సరికాదన్నారు. మందకృష్ణ ఎజెండా ఎస్సీ వర్గీకరణ. తరువాత పోరాటం ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ రాజ్యాధికారం. ఇక నైనా కృష్ణ మాదిగ విమర్శించినట్లైతే పరినామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

# ఉచిత శిక్షణ.. స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి



ఆత్మకూర్ / (**కదిలించే వార్త**) **మే 25:** చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని దుడసంకల్పంతో దీని దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకంలో ఉచిత శిక్షణ స్వయం ఉపాధి.. ఉద్యోగాలు కల్పించే లక్ష్యంలో భాగంగా 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వయస్సు గల యువతి యువకులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈజీ ఎం ఎం సంయుక్త ఆధ్వర్యంలో ఐదు నెలల పాటు స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ సిస్టం ఆపరేటర్, వేర్హౌస్, తో పాటు పలు రకాల శిక్షణలు ఇచ్చి ఉచితంగా భోజనము వసతితోపాటు ప్రతి నెల నిరుద్యోగ భృతి వెయ్యి రూపాయలు అందిస్తుందన్నారు ఈ అవకాశాన్ని యువతి యువకులు అధిక సంఖ్యలో చేరి ఉపాధి ఉద్యోగాలు పొందాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి కోరారు. పూర్తి వివరాల కొరకు డిఆర్డిఏ అధికారి బి రాజేందర్ సెల్ నెంబర్ 98491 31050, 966620 9963 నెంబర్లకు కాల్ చేసి పూర్తి వివరాలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# యువత దేశ సేవలో ముందుండాలి

## ఆర్మీ ఉత్తమ డాక్టర్ అవార్డు గ్రహీత లెఫ్టినెంట్ కర్నూల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి



ఆత్మకూర్ (**కదిలించే వార్త**) **మే 25:** భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుంటే ఓరువలేని పాకిస్తాన్ తీవ్రవాదులు దాడులు చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టేందుకు యువత ముందుండాలని ఆర్మీ ఉత్తమ డాక్టర్ అవార్డు గ్రహీత లెఫ్ట్ హ్యాండ్ డాక్టర్ మాచర్ల బిక్షపతి పిలుపునిచ్చారు. ఆదివారం ఇండియన్ ఆర్మీలో వైద్య సేవలు అందిస్తూ ఎన్నో అవార్డులను అందుకున్నారు. జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులుగా వైద్య సేవలు అందిస్తూ సమాజ సేవ చేస్తున్న డాక్టర్ మాచర్ల బిక్షపతి సేవలు గుర్తించి ఇటీవల ఉత్తమ డాక్టర్ అవార్డును మంత్రి సీతక్క చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు తీసుకున్న తర్వాత తొలిసారి ఆత్మకూరు కి వచ్చిన డాక్టర్ మాచర్ల బిక్షపతిని ముదిరాజ్ కులస్తులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ భారతదేశం కోసం ప్రతి ఇంటి నుంచి ఒక యువకున్ని దేశ సేవకు పంపించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశం అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేని దేశాలు కుట్రలు చేస్తున్నాయని వాటిని భగ్నం చేసేందుకు యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండల ప్రజలకు నా వంతు వైద్య సేవలు అందించి వారి రుణం తీర్చుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ చైర్మన్ గుండెబోయిన బిక్షపతి, సీనియర్ జర్నలిస్ట్ వీర్ల విద్యాసాగర్, మత్స్యశాఖ డైరెక్టర్లు బయ్య కుమారస్వామి, తోపాటు ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.


# ఎన్ని అక్రమ కేసులు పెట్టిన జగన్ అవినాష్ లు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు

## దాదాపు 20 వేలమంది భాకరాపురం టవర్ డంప్ క్రిందే ఉన్నారు వారంతా వివేక హత్యతో ప్రమేయం ఉన్నట్లేనా

## బీటెక్ రవి అంటే అబద్ధం- అబద్ధం అంటే బీటెక్ రవి, చంద్రబాబు ను మించిన అబద్ధాల కోరు,

## ఒలింపిక్స్ లో అబద్ధాల పోటీ ఉంటే టీడీపీ తరుపున దేశానికి మరో గోల్డ్ మెడల్ వచ్చేది

## పులివెందుల వైకాపా నాయకులు



పులివెందుల అర్బన్: (**కదిలించే వార్త**) **మే 25:** పులివెందులలోని వైయస్ మనోహర్ రెడ్డి స్వగృహం నందు జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర మాజీ నూర్భాష మాజీ చైర్మెన్ రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ , రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, పట్టణ కార్యదర్శి విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఒక పసికూన పై అఘాయత్యం జరిగితే ఖండించే నోరు లేని ఒక పెద్దమనిషి త్వరలో జగన్ ,అవినాష్ జైల్ కు వెళ్తారు తద్వారా మా అరాచకాలు మరింత పేట్రేగుతాయి అని గొంతు చించుకుని అరవడం చూస్తే , ఆ పెద్దమనిషి కి పదవులపై అధినాయకుడి మెప్పు పై ఉన్న నిబద్ధత ప్రజా సమస్యల పై లేకపోవడం చాలా బాధాకరం, జగన్ అవినాష్ అరెస్ట్ ల గురించి మాట్లాడకపోతే బీటెక్ రవి ని ప్రజల తో పాటు టీడీపీ నాయకత్వం కూడా మర్చిపోతుంది, అందుకే రాష్ట్రం లో ఏ సమస్యలు లేనట్లు తన గుర్తింపు కోసం అబద్ధాలు ప్రచారం చేస్తూ తపన పడుతున్నాడు, వైసీపీ కార్యకర్త దగ్గర నుంచి వైసీపీ ఎమ్మెల్యే ఎంపీ చివరకు అధినేత వైయస్ జగన్ వరకు అందరిని అక్రమ కేసు లలో ఇరికించి జైలు కి పంపి ఇబ్బందులకు గురి చేయడం రాష్ట్రం లో ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసు ,జరగని మద్యం కుంభకోణాన్ని జరిగినట్లు,ఏ మాత్రం ఆధారాలు లేని ఒక కల్పిత కోణాన్ని సృష్టించి చిరుద్యోగులను బెదిరించి అబద్ధపు వాంగ్మూలాలు నమోదు చేసి కక్షపూరిత రాజకీయ కుట్ర తో జగన్ మోహన్ రెడ్డి ని అరెస్ట్ చేయించాలని తాపత్రయ పడుతున్నారు. జగన్ మొన్న ప్రెస్ మీట్ పెట్టి చాలా విపులంగా మద్యం అమ్మకాల గురించి నిజాలు నిర్భయంగా కళ్ళకు కట్టినట్టు మాట్లాడితే ఇంతవరకు దానికి టీడీపీ నుంచి కౌంటర్ ఇచ్చే నాథుడే లేడు ఇకపోతే వివేకానంద రెడ్డి హత్య కేసు లో ఏదో సెల్ టవర్ శాస్త్రీయత అంటూ అధికార పార్టీ పెద్దలంతా కలిసి ఢిల్లీ స్థాయిలో రాయించిన అఫిడవిట్ లో సంతకం పెట్టిన అధికారి కంటే బిటెక్ రవికే ఎక్కువ శాస్త్రీయత తెలిసినట్లు మాట్లాడారు. దానిలో పులివెందుల లో ఉన్నదే 4 టవర్ లు దాదాపు 80 వేల మంది ఆ టవర్ డంప్ క్రిందే ఉంటారు, దాదాపు వైఎస్ కుటుంబీకుల స్వగృహాలు తో పాటు 10 వేల గృహాలు ఉన్న భాకరాపురం లో హత్య జరిగితే భాకరాపురం టవర్ క్రింద ఉన్న 10 వేల గృహాల లో నివసించే వారంతా హత్యతో సంబంధం ఉన్నవారు అవుతారా, ఇప్పటికైనా వైసీపీ నాయకులు జైలుకు పంపితే తప్ప మీ భవితవ్యం ఉండదు అనే భావన లోనుంచి బయటకు వచ్చి ప్రజా సమస్యలపై, పులివెందుల అభివృద్ధి పై దృష్టి పెట్టాలని టిడిపి నాయకులకు హితవు పలికారు.

# కడప ఉక్కు పరిశ్రమను పై మహానాడులో స్పష్టమైన వైఖరిని తెలియజేయాలి.

## కడప బెంగళూరు రైల్వే పనులను పూర్తి చేయాలి :

## వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నారాయణరెడ్డి



కడప (**కదిలించే వార్త**) **మే 25:** విభజన చట్ట ప్రకారం కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు నిర్లక్ష్యానికి గురవుతుందని, అదేవిధంగా కడప బెంగుళూరు రైల్వే పనులు ముందుకు సాగకపోవడం దారుణమని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కడప జిల్లాలో ప్రభుత్వ రంగంలో భారీ ఉక్కు పరిశ్రమ నిర్మాణము మరియు బెంగుళూరు కడప రైల్వే పనులు కడప నుండి అమరావతి వరకు పరిధించాలని కోరుతూ ఆదివారం కడప నగరంలోని కొత్త బస్టాండ్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం ముందు ఏపీ వెనుకబడిన ప్రాంతల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింద. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర విభజన సందర్భముగా పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన విభజన హామీలను మాత్రం అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న కూడా రాష్ట్ర ప్రయోజనాలకోసం ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం దారుణమన్నారు. రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి కొలమానకంగా ఉన్న కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై ఈ ప్రాంత వాసులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారు తెలిపారు. ఒకవైపు చదువుకున్న యువకులు కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అయితే ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని వారు తెలిపారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి దొరికే అవకాశం ఉందన్నారు. రాయలసీమ ప్రాంతం పారిశ్రామిక అభివృద్ధి చెందాలన్నా, యువతకు ఉపాధి కావాలన్న కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటే ఏకైక మార్గం అని వారు అన్నారు. అలాంటి కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన నాయకులు ఎన్నికల అనంతరం కడప ఉక్కు పై స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి కడప ఉక్కు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకురావాలన్నారు. అలాగే కడప బెంగుళూరు రైల్వే పనులు పూర్తి చేయడంతో పాటు రైల్వే లైన్ ను అమరావతి వరకు పొడగించాలని వారు డిమాండ్ చేశారు. మూడు రోజులపాటు కడప నగరంలో జరిగే మహానాడు వేదికగా కడప ఉక్కు పరిశ్రమపై చర్చ జరపాలని లేని పక్షంలో అన్ని విద్యార్థి యువజన ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళనకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జేవి రమణ, ఆవారు మల్లికార్జున సగిలి గుర్రప్ప, అంజి, శ్రీనివాసులు, జయవర్ధన్, డబ్ల్యూ రాము, దేవర కృష్ణ, రసూల్, డి.ఎం ఓబులేష్, సగిలి రాజేంద్రప్రసాద్, దస్తగిరి, నాగేంద్ర, జగదీష్, లెనిన్ ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, రామాంజనేయులు, గోపి, పాపిరెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బలిజ సంఘం నాయకులు గూడూరు ప్రసాదును పరామర్శించిన వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల అర్బన్(**కదిలించే వార్త**) **మే 25:** పులివెందుల బలిజ సంఘం నాయకుడు గూడూరు ప్రసాద్ కు యాక్సిడెంట్ జరిగి వైద్య చికిత్సల అనంతరం తన నివాసం వద్దకు వచ్చిన ప్రసాదును పులివెందుల పురపాలక ఇంచార్జ్ మనోహర్ రెడ్డి, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డిలు పరామర్శించరు. వివరాలు వెళితే గత కొద్ది రోజుల కిందట పులివెందుల నుండి అనంతపురం తన సొంత పనుల పై వెళుతుండగా మార్గమధ్యంలో ఇనోవా కారు యాక్సిడెంట్ లో తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిగా అనంతపురం ఒక ప్రైవేట్ హాస్పిటల్కు చేర్చగా అక్కడ ప్రధమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్య చికిత్సల కోసం బెంగళూరులో ఒక ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్సలు పొంది తన నివాసం వద్దకు వచ్చిన గూడూరు ప్రసాద్ ను వైయస్ మనోహర్ రెడ్డి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకుంటూ పలు సూచనలు సలహాలు అందిస్తూ జాగ్రత్తగా ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం పట్టణ నాయకులు యారవ వెంకటసుబ్బయ్య, సోపాల వీర, బ్యాటరీల ప్రసాద్, తోటం శెట్టి హరి, రామాంజనేయులు, ఫోటో స్టూడియో హరి, కుళ్లాయప్ప, భాకరాపురం కౌన్సిలర్ , ఎక్స్ కోఆప్షన్ బాబయ్య, ఇతర నాయకులు కలిసి పరామర్శిస్తూ వారి ఆరోగ్యం భగవంతుని దయవల్ల కుదుటపడి అందరితో మామూలుగా కలిసి తిరిగే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం



సింహాద్రిపురం (**కదిలించే వార్త**) **మే 25:** పులివెందుల నియోజవర్గం సింహాద్రిపురం గ్రామంలో శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాభాగంగ అనంతపురం జిల్లా తాడిపత్రి శ్రీరాగచరిత ఆసుపత్రి వారిచే ఉచిత మెగా వ్వైద్య శిబిరంలో వైద్య నిపుణులతో చెవి ముక్కు గొంతు తదితర వాటిపై చికిత్సలు అందించారు. చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు . కార్యక్రమం లో డాక్టర్లు జస్మితారెడ్డి రాగచరిత పీజో థెరపీ డాక్టర్ గన్నమంటి సాయి సాయి , సుస్మిత తదితరులు పాల్గొన్నారు

# అనాథ అంధవిద్యార్థిని చదువుకు మానవతాసభ్యుల ఆర్థికసాయం

## మానవత – అభాగ్యుల జీవితాలకు భవిత

## మానవతా సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి



పులివెందుల అర్బన్: (**కదిలించే వార్త**) **మే 25:** పులివెందుల పట్టణం, చిన్నన్నరూముల రోడ్డులో ఉన్న పెన్షనర్ల కమ్యూనిటీ భవనంలో మానవతసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నెలవారి సమావేశంలో కార్యవర్గసభ్యులు సమావేశమై, భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాల గురించి వివిధ అంశాలపై చర్చించడం జరిగింది. తదుపరి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలుచేయాలని సభ్యులు తీర్మానించారు. రిటైర్డ్ టీచర్ భరద్వాజ రెడ్డి సభ్యులకు అల్పాహారం ఏర్పాటుచేశారు. అనంతరం పులివెందుల పట్టణం రోటరీపురానికి చెందిన వల్లెపురోజా అనే అంధవిద్యార్థిని బిఈడి చదువు కొరకు మానవతాసంస్థ సభ్యులు సంయుక్తంగా 21వేలరూపాయలు సంస్థ కార్యవర్గసభ్యుల చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. తల్లిదండ్రులులేని అనాథ అంధవిద్యార్థి ఉన్నత విద్యకై ఆర్థిక సహాయం అందించిన మానవతాసంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మానవతాసంస్థ శాశ్వతసభ్యులు లింగాలచంద్రశేఖర రెడ్డి ( ఎస్సీ ఎస్ ఆర్ ), విశ్రాంతఅధ్యాపకులు అగడూరు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మానవతాసంస్థ చేపడుతున్న వినూత్నసేవాకార్యక్రమాలకు తమవంతు తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని, సంస్థ పురోగతికి అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మానవతాసంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి, కార్యదర్శి కె.గంగిరెడ్డి, కోశాధికారి బండి హరిశ్చంద్రారెడ్డి, రీజనల్ కన్వీనర్ వార్త చంద్రశేఖర్ రెడ్డి, వికలాంగులసంఘం రఘునాథరెడ్డి, కార్యవర్గసభ్యులు కృష్ణారెడ్డి, లింగాల చంద్రశేఖర్ రెడ్డి, శిరిగిరెడ్డి విశ్వనాథరెడ్డి, బండిశివరామిరెడ్డి, అంగడినాగేంద్ర, కృష్ణమూర్తి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శంభురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.లి

# పెండింగ్ పనులకు నిధులు కేటాయించండి

## రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు వినతి

## టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి



పులివెందుల అర్బం(**కదిలించే వార్త**) **మే 25:** కడపలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న మహానాడు సభ పరిశీలనకు విచ్చేసినటువంటి రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదివారం పులివెందుల టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులతో మహానాడు సభ విజయవంత విషయాలను చర్చించారు. వాటిలో భాగంగా పులివెందుల మున్సిపల్ పరిధిలో పెండింగ్ పనులకు నిధులు కేటాయించి పెండింగ్ పనులను పూర్తి చేయుటకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లాలని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కి,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు కి పెండింగ్ పనుల నివేదికను అందజేసిన పులివెందుల టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి నివేదికను అందజేస్తూ నిధులు కేటాయించాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ భవిష్యత్తు నిర్ణయించేందుకు మహానాడు


### జగ్గయ్యపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కడప (కదిలించే వార్త) మే 25: అధికారంలో ఉన్నప్పుడు ఏమిచెయ్యాలి,అధికారంలో లేనప్పుడు ఏమి చేయాలి ఒక ప్రణాళిక బద్దంగా రాజకీయ భవిష్యత్ ను నిర్ణ యించేందుకు చేపట్టిందే మహానా డు అని జగ్గయ్యపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. కడప నగరంలో ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ లో వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైస్సార్సీపి నాయకులు పేర్ని నాని ఇది దగానాడు అని అన్నారు.ఏమి దగా చేశారో చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రజానీకానికి దగా చేశామా.రాజకీయ పార్టీ దగా చేశామా అనేది మాట్లాడకుండా ఏమి మాట్లాడుతున్నారో వారికి అర్థం కాలేదన్నారు. దీనిపై నేను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ కడప పార్లమెంటరీ మీడియా కోఆర్డినేటర్ కోఆర్డినేటర్ జనార్ధన్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో వైసిపి నాయకులు

### వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) మే 25: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఉలిమెల్ల రింగ్ రోడ్డు శిల్పారామం రోడ్డు నందు సాయి బృందావన్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం కావేటి వారి వివాహ వేడుకలకు వైకాపా నాయకులు హాజరయ్యారు .ఈ కార్యక్రమాల్లో భాగంగా కావేటి బాబు మహాలక్ష్మి ప్రత్యేక వివాహ ఆహ్వానం మేరకు పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డిలు హాజరై నూతన వధూవరులైనటువంటి మానస, మహేష్ లను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం చాలా పవిత్రమైనదని వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలలో కావేటి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఎక్స్ కౌన్సిలర్ చలపతి, చెన్నకేశవులు ,ఎస్టీ నాయకులు, నారాయణ పోస్ట్ బాలయ్య, కౌన్సిలర్ మల్లికార్జున, ఇతర ఎస్టి నాయకులు వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## బలిజ సంఘం నాయకులు గూడూరు

## ప్రసాదును పరామర్శించిన వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) మే 25: పులివెందుల బలిజ సంఘం నాయకుడు గూడూరు ప్రసాద్ కు యాక్సిడెంట్ జరిగి వైద్య చికిత్సల అనంతరం తన నివాసం వద్దకు వచ్చిన ప్రసాదును పులివెందుల పురపాలక ఇంచార్జ్ మనోహర్ రెడ్డి, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డిలు పరామర్శించరు. వివరాలు వెళితే గత కొద్ది రోజుల కిందట పులివెందుల నుండి అనంతపురం తన సొంత పనుల పై వెళు తుండగా మార్గమధ్యంలో ఇనోవా కారు యాక్సిడెంట్ లో తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిగా అనంతపురం ఒక ప్రైవేట్ హాస్పిటల్కు చేర్చగా అక్కడ ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్య చికిత్సల కోసం బెంగళూరులో ఒక ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్సలు పొంది తన నివాసం వద్దకు వచ్చిన గూడూరు ప్రసాద్ ను వైయస్ మనోహర్ రెడ్డి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకుంటూ పలు సూచనలు సలహాలు అందిస్తూ జాగ్రత్తగా ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం పట్టణ నాయకులు యారవ వెంకటసుబ్బయ్య, సోపాల వీర, బ్యాటరీల ప్రసాద్, తోటం శెట్టి హరి, రామాంజనేయులు, ఫోటో స్టూడియో హరి, కుళ్లాయప్ప, భాకరాపురం కౌన్సిలర్ , ఎక్స్ కోఆప్షన్ బాబయ్య, ఇతర నాయకులు కలిసి పరామర్శిస్తూ వారి ఆరోగ్యం భగవంతుని దయవల్ల కుదుటపడి అందరితో మామూలుగా కలిసి తిరిగే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

## డి ఆర్ పి గా శిక్షణ ఇచ్చిన రాజేంద్రప్రసాద్ కు సన్మానం



ఆత్మకూర్ /(కదిలించే వార్త) మే 25: తెలంగాణ ప్రభుత్వ ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ ఐదు రోజులు స్కూలు అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయులకు డిఆర్పి గా ఉండి శిక్షణ ఇచ్చినందుకు అరిషం రాజేంద్రప్రసాద్ ను హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మేడం ఏ ఎం ఓ మరియు మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస రెడ్డి , జిసిడిఓ సునీత, హసన్పర్తి మండల్ ఎల్లాపూర్ దగ్గర గల మాంటిసోరి ప్రైమ్ స్కూల్లో సన్మానం చేశారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ



వరదయ్యపాలెం(కదిలించే వార్త) మే 25: చిత్తూరు జిల్లా సత్య వేదు నియోజకవర్గ వరదయ్య పాలెం మండలం నందు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి తడ శ్రీనివాసులు,ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాయకులకులు పసుపులేటి విజయ్ కుమార్, శ్రీను,ఆధ్వర్యంలో జనసేన నాయకులకు కార్యకర్తలకు క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ చేయడం జరిగింది,

## సీనియర్ జర్నలిస్టు రామచంద్రయ్యకు ఘన సన్మానం





సత్యవేదు (కదిలించే వార్త) మే 25: సత్యవేదు సీనియర్ జర్నలిస్టు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామచంద్రయ్యను ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం తిరుపతి మంగళం రోడ్డు శ్రీబాలాజీ ఫెడ్ టాప్ ఫంక్షన్ హాల్లో జరిగిన మీడియా ఫెడరేషన్ జిల్లా మహాసభలు సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపకులు ఢిల్లీబాబు ఆధ్వర్యంలో టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ తదితరులు రామచంద్రయ్యకు పూలమాలవేసి సాలువతో సత్కరించి చిత్రపటాన్ని బహుకరించారు.

## అనాథ అంధవిద్యార్థిని చదువుకు మానవతాసభ్యుల ఆర్థికసాయం

### మానవత - అభాగ్యుల జీవితాలకు భవిత

### మానవతా సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి




పులివెందుల (కదిలించే వార్త) మే 25: మానవతాసంస్థ రాష్ట్రవ్యాప్తంగా విశిష్టమైన సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ, వివిధవర్గాలకు కులమతాలకతీతంగా విస్తృతంగా చేయూతనిచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తోందని, సమాజంలోని అత్యంత వెనుకబడ్డ వర్గాలైన అనాధలు, నిరుపేదలు, దివ్యాంగులు తదితర అణగారిన వర్గాలవారికి విద్య, వైద్య, ఉపాధి రంగాలలో తమవంతు సాయం అందిస్తున్నామని, మనసున్న దాతలు ముందుకువచ్చి మానవతాసంస్థ చేపడుతున్న సేవాకార్యక్రమాలకు తోడ్పాటునందించాలని సంస్థచైర్మన్ డివి కొండారెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణం, చిన్నన్నరూముల రోడ్డులో ఉన్న పెన్షనర్ల కమ్యూనిటీ భవనంలో మానవతసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నెలవారి సమావేశంలో కార్యవర్గసభ్యులు సమావేశమై, భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాల గురించి వివిధ అంశాలపై చర్చించడం జరిగింది. తదుపరి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలుచేయాలని సభ్యులు తీర్మానించారు. రిటైర్డ్ టీచర్ భరద్వాజ రెడ్డి సభ్యులకు అల్పాహారం ఏర్పాటుచేశారు. అనంతరం పులివెందుల పట్టణం రోటరీపురానికి చెందిన వల్లెపురోజా అనే అంధవిద్యార్థిని బిఈడి చదువు కొరకు మానవతాసంస్థ సభ్యులు సంయుక్తంగా 21వేలరూపాయలు సంస్థ కార్యవర్గసభ్యుల చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. తల్లిదండ్రులులేని అనాధ అంధవిద్యార్థి ఉన్నత విద్యకై ఆర్థిక సహాయం అందించిన మానవతాసంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు .కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మానవతాసంస్థ శాశ్వతసభ్యులు లింగాల చంద్రశేఖర రెడ్డి ( ఎస్సీ ఎస్ ఆర్ ), విశ్రాంతఅధ్యాపకులు అగడూరు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మానవతాసంస్థ చేపడుతున్న వినూత్నసేవాకార్యక్రమాలకు తమవంతు తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని, సంస్థ పురోగతికి అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మానవతాసంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి, కార్యదర్శి కె.గంగిరెడ్డి, కోశాధికారి బండి హరిశ్చంద్రారెడ్డి, రీజనల్ కన్వీనర్ వార్త చంద్రశేఖర్ రెడ్డి, వికలాంగులసంఘం రఘునాథరెడ్డి, కార్యవర్గసభ్యులు కృష్ణారెడ్డి, లింగాల చంద్రశేఖర్ రెడ్డి, శిరిగిరెడ్డి విశ్వనాథరెడ్డి, బండిశివరామిరెడ్డి, అంగడినాగేంద్ర, కృష్ణమూర్తి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శంభురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భూమి అన్యాక్రాంతంలో నిజం లేదు

### అపరిమిత భక్తి భావంతోనే

### అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం

### ఆలయ వ్యవస్థాపకుడు షరీఫ్

పులివెందుల అర్బన్: (కదిలించే వార్త) మే 25: పులివెందుల పట్టణం కదిరి రోడ్డులోని 170, 171 సర్వే నంబర్లు గల భూమిని తాను అన్యాక్రాంతం చేశానని దినపత్రికలో ప్రత్యర్థులు ఇచ్చినటువంటి ప్రకటనపై ఎలాంటి నిజం లేదని అపరిమిత భక్తి భావంతోనే అభయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం పూర్తిచేసుకుని నేటికీ విశేష పూజలు అందుకొని ఆలయ వ్యవస్థాపకుడు షరీఫ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికలకు ఇచ్చినటువంటి సమాచారం మేరకు రాళ్ల బండి శ్రీనివాస( ప్రభుత్వ ఉపాధ్యాయుడు మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారి) ఇచ్చినటువంటి ప్రకటన పూర్తి సత్యదూరం అని గతంలో ఇదే భూమిపై సదరు సుబ్బరామయ్య కుమారుడు ప్రకాష్ చే పులివెందుల స్టేషన్ లో ఫోర్జరీ సంతకాలతో భూమిని పొందానంటూ చేసిన ఫిర్యాదులో 14 రోజులు రిమాండ్ అనంతరం బయటికి రాగా అదే ఫిర్యాదు అందించిన ప్రకాష్ కుటుంబ సభ్యులు సదురు రాళ్ల బండి స్వామి చెప్పుడు మాటలు విని అక్రమ కేసు బనాయించామని తెలుపుతూ సదర్ కేసును క్షమాపణ చెప్పి విత్ డ్రా చేసుకోవడం జరిగిందని, అయినప్పటికీ రాళ్ల బండి స్వామి నేటికీ నాపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ దురుద్దేశ పూర్వకంగా అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టారని, కొందరు వ్యక్తులతో బెదిరించారని వాటికి సిసిటివి ఫుటేజీ సాక్షాలు కలవని, గడచిన 8 సంవత్సరాలుగా అభయాంజనేయ స్వామికి వార్షికోత్సవ వేడుకలు, జయంతి వేడుకలు, పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామన్నది నిత్య సత్యమని సదరు కార్యక్రమాలని ఆయా పత్రికలలో రావడం జరిగిందని, ఆలయ అభివృద్ధికి అనేక విధాలుగా దాతలను అర్జిస్తూ భక్తులకు అనుకూలమైన సౌకర్యాలను కల్పించేందుకు కళ్యాణ మండప నిర్మాణానికి పాద ఆధ్వర్యంలో అడుగులు పడగా సదరు కార్యక్రమానికి కూడా రాళ్ల బండి



శ్రీనివాస్ అడ్డుపడి నిలుపుదల చేయడం జరిగిందని, ఏది ఏమైనప్పటికీ సదురు సర్వేనెంబర్ లో గల భూమిని అన్యాక్రాంతం ఎక్కడ చేయలేదని నేటికీ సంరక్షిస్తూ సాగులోనికి తెచ్చేందుకు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నానని, భగవంతునిపై భారంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని, ముస్లిం వ్యక్తిని అయినప్పటికీ ఆంజనేయుని సేవే భాగ్యంగా ముందుకు వెళ్తూ ప్రభుత్వ భూమిని సాగు చేయడం జరుగుతోందని, కాపులాదారునిగా నియమించామని చెప్పుకుంటున్న సదరు ప్రభుత్వ ఉద్యోగి, అదే ప్రభుత్వ ఉద్యోగం నిర్వహిస్తున్న నన్ను ఏ విధంగా కాపలాదారుగా నియమిస్తారో వారికే తెలియాలన, ఆలయ అభివృద్ధికి సంబంధించి చేస్తున్నటువంటి పనులన్నీ బహిర్గతమైనవేనని వీటిని తెరచాటుగా నిర్వహించడం లేదని, సాగు ద్వారా వస్తున్నటువంటి ఆదాయాన్ని కూడా ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందని తెలియజేశారు. సర్వేనెంబర్ లో రాళ్ల బండి శ్రీనివాస్ కు ఎటువంటి హక్కులు మరియు ఆధారాలు కలిగి ఉంటే చర్చకు సిద్ధం.

## బిసి జిల్లా యవజన అధ్యక్షుడుగా చల్లా బాలాజీ ఎన్నిక




వేంపల్లె (కదిలించే వార్త) మే 25: జాతీయ బిసి సంక్షేమ సంఘం యవజన అధ్యక్షుడుగా చల్లా బాలాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నికలలో భాగంగా ఆదివారం వేంపల్లెలో జాతీయ బిసి సంక్షేమ సంఘం సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా గౌరవ అధ్యక్షుడుగా బత్తల ఆదినారాయణ, జిల్లా యవజన అధ్యక్షుడుగా చల్లా బాలాజీ, సంయుక్త కార్యదర్శిగా బత్తుల చలపతి, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ గా ఎం. నాగేశ్వరావు, జిల్లా కమిటీ సభ్యుడుగా వెంకట సుబ్బయ్య, పులివెందుల నియోజకవర్గం గౌరవ అధ్యక్షులుగా వి. రత్తయ్య ను ఎన్నుకున్నారు. అలాగే పులివెందుల నియోజకవర్గం అధ్యక్షులుగా వల్లెపు బుజ్జి బాబు, ఉపాధ్యక్షుడుగా వి. రామచంద్ర, పులివెందుల నియోజకవర్గం ప్రచార కమిటీ చైర్మన్ గా ఎం. గంగోజి, వేంపల్లె మండలం అధ్యక్షుడుగా వల్లెపు వెంకట సుబ్బయ్య, ఉపాధ్యక్షుడుగా జి. భాస్కర రెడ్డప్ప నియమించారు. నూతన కమిటీలో నియామక అయిన వారందరికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ బిసిలకు కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే బిసి రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న అన్ని బిసి కులాలను కలుపుకొని ఐక్యతతో బిసి కులాల అభివృద్ధికి పాటుపడాలని చెప్పారు. చిత్తూరు జిల్లాలో బలోపేతం చేయడానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రోగ్రాం కొఆర్డినేటర్ ఎన్. సురేంద్రరాజ్ రెడ్డి, ఆర్ సిడిఎస్ మంచూరి వెంకటసుబ్బారెడ్డి, వేంపల్లె వడ్డెర సంఘం అధ్యక్షులు మల్లె సంటన్న, గోగుల మల్లికార్జున బిసి కులాల నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ లో త్రాగునీటి పైపు లైన్ పనులు



వేంపల్లె (కదిలించే వార్త) మే 25: వేంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో త్రాగునీటి పైపు లైన్ పనులు చేపట్టారు. ఇటీవల కాలంలో రాజీవ్ నగర్ కాలనీలో త్రాగునీటి ఇబ్బందులు ఉన్నాయని అ ప్రాంత ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో ఆదివారం సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ఆదేశాలు మేరకు రాజీవ్ నగర్ కాలనీలో త్రాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు పంచాయతీ సిబ్బంది పైపు లైన్ పనులు చేశారు. రాజీవ్ నగర్ లో త్రాగునీటి సరఫరా కాని ఆయా ప్రాంతాలకు పైపు లైన్ వేసి నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టారు. నీటి ఎద్దడి నివారణకు కొరకు సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు పైపు లైన్ వేయడంతో అ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా సరస్వతి ఉన్నత పాఠశాల

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 25 సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్ర బృందం.



వరంగల్ (కదిలించే వార్త) మే 25:వరంగల్ పట్టణంలోని కరీమాబాద్ బొమ్మల గుడి జంక్షన్ లో సరస్వతి ఉన్నత పాఠశాలలో 1999- 2000 పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యా పాఠాలు నేర్పిన గురువులు ప్రభాకర్ రెడ్డి, అశోక్, ప్రీతి, సుగుణ. ఉప్పలయ్య, మధుసూదన్, లక్ష్మీ, స్వరూప రాణి, శివ నాగ కుమార్. సుభాష్ లను ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్ర బృందం ఎంతో ఆనందంగా ఆత్మీయంగా అందరినీ పలకరించుకొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు, పాఠశాల అభివృద్ధికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వీణవంక కిరణ్ కుమార్, రవ్వలప్రభాకర్, శ్రీపాద శ్యాంసుందర్, డి కవిత, పి కౌసల్య, కృష్ణవేణి, వి స్వప్న, ప్రవీణ్, శ్రీలత, కే విజయలక్ష్మి, రాజేష్, సురేష్, నాగరాజు, రత్నాకర్, రామకృష్ణ, డి స్వప్న, స్వప్న కుమారి, స్వాతి, అనిల్, సంతోష్, శివయ్య, పద్మ, వాసవి, స్వాతి, శ్రీనివాస్, నవత, టి రజిత, టి స్వప్న, శ్రీదేవి, రజిని నాగమణి, సుజాత, సుమలత, సమతా, భావన, స్కూలు అటెండర్ పారిజాతం తదితరులు పాల్గొన్నారు.

## విజేతగా నిలిచిన వెనుతుర్ల అఖిలేష్ రెడ్డి..





కడప (కదిలించే వార్త) మే 25: కడప నగరంలోని శ్రీ దీన్నే పార్టీ బసిరెడ్డి వికాస్ స్కూల్లో ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశపెట్టిన పరీక్షల్లో 300 గాను 260 మార్కులు వెనుతుర్ల అఖిలేష్ రెడ్డి సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దీన్నే పాటి బసిరెడ్డి మాట్లాడుతూ వెనుతుర్ల అఖిలేష్ రెడ్డి రెండు సంవత్సరాల నుంచివికాస్ నవోదయ కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకున్నాడని మొదటిసారి సైనిక్ పరీక్ష రాయగానే ఎంతో కష్ట పడి పరీక్షలో మొదటిసారి ఉన్నత మార్కులు సాధించిన అఖిలేష్ రెడ్డికి పాఠశాల యాజమాన్యం గా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## పరకాలలో ఘనంగా స్వేరోస్ విక్టరీ డే



పరకాల (కదిలించే వార్త) మే 25:హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో స్వేరోస్ విక్టరీ డే సందర్భంగా పట్టణ కేంద్రంలో స్వేరో జిల్లా ఉపాధ్యక్షుడు అమ్మ ఒడి ఎల్తూరి వర్ధన్ స్వేరో ఆధ్వర్యంలో ఆదివారం శాయంపేట మండలం మాందారి పేట గ్రామ సమీపంలో ఉన్న గుట్టలు(పిల్లిగుండ్లు) నందు నిర్వహించారు, ఈ కార్యక్రమాకి ముఖ్యఅతిథిగా స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మ ఒడి సుభద్ర శ్యామల హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అదేవిధంగా సీనియర్ స్వేరోస్ విజయ్ కుమార్, అమ్మఒడి శ్రీనివాస్ స్వేరో లు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో స్వేరో జెండా పతాకాన్ని అవిష్కరణ చేశారు. సీనియర్స్ స్వేరో అమ్మఒడి శ్రీనివాస్ మాట్లాడుతూ 25 మే 2014న తెలంగాణ రాష్ట్రానికి చెందిన గురుకుల పాఠశాల విద్యార్థులు ఇద్దరు దళిత గిరిజన బాల బాలికలు మలావత్ పూర్ణ, సాధన పెల్లి ఆనంద్ కుమార్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరం 8848 మీటర్ల ఎత్తైన శిఖరాన్ని అధిరోహించి జాతీయ జెండాను స్వేరో జెండాను బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని శిఖరంపై నుండి ఆవిష్కరించారు. అది కేవలం భౌతిక శిఖరాన్ని చేయించడం మాత్రమే కాదు సామాజిక అసమానతలను వివక్షతను అవకాశాల కొరకు జయించడం అణచి వేత నుండి అసాధ్య సాధన దిశగా స్వేరోస్ విక్టరీ డే ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామని శ్రీనివాస్ తెలిపారు. సీనియర్స్ స్వేరో ఆలూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ అసాధారణ విజయ వెనుక ఉన్న శక్తి స్వేరో భావాజాలం కీలకమైన సాధనం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాస సంకల్పాన్ని నింపేందుకు స్వేరో పది ఆజ్ఞలను ప్రవేశపెట్టి ఈ ఆజ్ఞలో నేను ఎవరికీ తక్కువ కాదు నేను ఎవరికీ .నేను ఎన్నటికీ వెనుక తిరగను అనే స్ఫూర్తిగా ఆయన సందేశం విద్యార్థులకు ఎవరెస్ట్ శిఖరం వైపు నడిపిస్తుందని అన్నారు, స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మఒడి సుభద్ర శ్యామల స్వేరో మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్ అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన విద్య పేద విద్యార్థులకు చేసిన ప్రయత్నంలో హరిజన, గిరిజన బాలబాలికలకు ఆత్మవిశ్వాసం అవకాశాలు కల్పిస్తే ఆకాశమే హద్దుగా ముందుకు సాగారన్నారు దర్శనాల సుష్మ అమ్మాయి ని 150 వేగంతో ఆకాశంలో ప్రయాణిస్తున్న విమానం నుండి దూకించిన ఘనత భూగర్భంలో స్వేరో జెండా ఎగరవేసిన ఘనత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి దక్కుతుందని వందలాది ఆశయాలను గెలుపొందడమే అని అవుతుందని శ్యామల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెండేలా మహేందర్ విష్ణు రవీందర్ రామ్ చరణ్ ప్రజ్ఞ ఆశ్రికా బ్లేస్సికా జెస్సికా ఒంటేరు అభిరామ్ జాహ్నవి రజిత సుధాకర్ తదితరులు పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహానాడు ఏర్పాట్ల పరిశీలన



పులివెందుల అర్బన్: (కదిలించే వార్త) మే 25: కడప పట్టణ పరిసర ప్రాంతంలో మే 27,28,29 తేదీలలో జరగనున్న మహానాడు ఏర్పాట్లను తెదేపా ప్రముఖులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు పల్లా. శ్రీనివాస్ రావు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చెర్మెన్ కె.పట్టాభి రామ్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ హస్సన్ భాషా, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలుగుదేశం కార్యకర్తలకు నాయకులకు పండుగ లాంటి మహానాడు కార్యక్రమాల నిర్వహణ కడపలో ఏర్పాటు చేయడం మంచి పరిణామమని కార్యక్రమ విజయవంతానికి ప్రతి ఒక్కరూ తమ అందించినటువంటి బాధ్యతలను నిర్వర్తించాలని తెలియజేశారు.

# వచ్చే మహానాడు లోపు వైకాపా ఖాళీ

**ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారు,**

**ఊచల లెక్కపట్టక తప్పదు**

**మద్యం కేసులో జగన్,వివేక హత్య కేసులో**

**అవినాష్ రెడ్డి లు జైలుకే**

**రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**



పులివెందుల అర్బన్: **(కదిలించే వార్త) మే 25:** వచ్చే ఏడాది జరగబోయే మహానాడు లోపు వైకాపా పార్టీ ఖాళీ అవుతుందని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారు జైలుకు తప్పదని, 27 ,28 ,29, జరగబోయే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మూడు రోజులు జరగబోయే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహానాడు కార్యక్రమాన్ని కడపలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. 10 నియోజకవర్గాల నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేస్తున్నారన్నారు. ప్రజల సొమ్మును కొల్లగొట్టి డ్రామా ఆడిన వారిని కటకటాలు చూడక తప్పదు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పుడు వచ్చినన్ని సీట్లు ఇప్పుడు వచ్చాయన్నారు. ప్రజలు చంద్రబాబు పైన ఎంత నమ్మకముందో దీన్ని చూస్తే అర్థమవుతుందన్నారు. నిన్న మాచర్ల లో టిడిపి నాయకులను దారుణంగా వైకాపా నాయకులు నరికి చంపడం దారుణమన్నారు. మాజీ శాసనసభ్యులు పిన్నెల హత్య రాజకీయాలను ఇప్పటికి ప్రోత్సహిస్తూనే ఉన్నారన్నారు. తొందరలోనే నిందితులను పట్టుకోవడం జరుగుతుందని కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. ప్రజాధనాన్ని, హత్య రాజకీయాలు ప్రోత్సహించే వారికి జైలు తప్పదన్నారు. గాలి జనార్దన్ రెడ్డి విషయంలో స్పష్టమైనది అన్నారు. అనంతరం పులివెందుల టిడిపి ఇన్చార్జ్ రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన పాపాలు శాపాలుగా మారాయని,వైకాపా ప్రభుత్వంలో అదనంగా ఒక్క ఎకరాకు నీరు ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. ఇన్సూరెన్స్ కంపెనీ ను వైఎస్ జగన్ సృష్టించి రైతులకు ఇన్సూరెన్స్ తానే కడతానని నమ్మించి కమిషన్లు కూడా భారీ స్థాయిలో తీసుకున్నారన్నారు. వైయస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన దంతలూరు కృష్ణ కూడా మద్యం కేసు పై వైకాపా నాయకులపై సోషల్ మీడియాలో ఆరోపణలు చేశారని అన్నారు. మద్యం కేసులో వైయస్ జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ కాక తప్పదని అలాగే వైఎస్ వివేక హత్య కేసులో వైఎస్ అవినాష్ రెడ్డి జైలుకు పోవడం ఖాయమని ఆయన అన్నారు. 27 ,28, 29,మూడు రోజులపాటు కడపలో జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసి కడప, పులివెందుల గొప్పతనాన్ని చాటాలన్నారు. పులివెందుల నియోజకవర్గం లోని టిడిపి నాయకులు కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందుగా ఆయనను టిడిపి నాయకులు బాణాసంచాలు పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం టిడిపి కార్యాలయంలో ఆయనను టిడిపి నాయకులు, కార్యకర్తలు దుశ్శాలువాతో పూలహారాలతో సత్కరించి పూల బొకే లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండలం ఇంచార్జ్ జోగి రెడ్డి, తొండూరు మండల ఇన్చార్జి జయ భరత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్నా రెడ్డి ప్రసాద్ రెడ్డి, హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, అక్కులు గారి విజయకుమార్ రెడ్డి, దేవి రెడ్డి సంజీవరెడ్డి, విశ్వనాథ రెడ్డి, సంజీవ్, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప నగరంలో కనిపించని ఎన్టీఆర్ విగ్రహం

టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య




కడప **(కదిలించే వార్త) మే 25:** కడప నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కమిషనర్ ప్రత్యేకంగా దృష్టి సారించి ఎన్టీఆర్ సర్కిల్ లో చుట్టూ ఉన్న చెట్లు అడ్వర్టైజ్మెంట్ బోర్డ్స్ ను తొలగించి ఎన్టీఆర్ విగ్రహం కనపడకుండా అడ్డంకులుగా ఉన్న అడ్వర్టైజ్మెంట్ బోర్డులను తొలగించి నగరంలోని మిగతా సర్కిల్స్ కన్నా అద్భుతంగా ఎన్టీఆర్ విగ్రహం చూపరులకు ఆకట్టుకునేలా అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయడం జరిగింది. మహానాడు సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం కనబడకుండా నాయకులు పచ్చ జెండాలతో బ్యానర్లతో తోరణాలతో సర్కిల్ నిండా కప్పేశారు. విగ్రహం కనిపించకుండా చేశారు. స్ఫూర్తి ప్రదాత ఎన్టీఆర్కు గౌరవించే పద్ధతి ఇదేనా అని కొండా సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుంచి మహానాడు సందర్భంగా కడపకు వస్తున్న నాయకులు, కార్యకర్తలు, మంత్రులు, ప్రముఖులు మహానాడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసేదానికి అవకాశం లేకుండా సర్కిల్లో కప్పిపెట్టేశారు. ఇదేనా ఎన్టీఆర్ కి ఇచ్చే నిజమైన గౌరవం అని కొండ సుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, సీనియర్ నాయకులు ఉస్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గురువులను సన్మానించిన విద్యార్థులు.



కమలాపూర్ **(కదిలించే వార్త) మే 25:**ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే స్నేహం. ఆనందం, బాల్యం,గత స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు, గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో హనుమకొండ జిల్లాలోని కమలాపురం మండలం శనిగరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హొదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది. 25 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహధర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే తలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు, తమ కుటుంబ పరిస్థితులు, నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు, పాటలు అలరించాయి. వచ్చిన పూర్వ విద్యార్థులు గురువులకు పాదపూజ, ఆత్మీయ సన్మానం చేసి సాయంత్రం వరకు అక్కడే గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పులివెందుల అర్బన్ **(కదిలించే వార్త) మే 25:** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో (అహోబిలాపురం )చదివినటువంటి 2003-2004 సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను టీచర్లతో పంచుకున్నారు. తమ చిన్న నాటి స్నేహితులతో సంభాసిస్తూ ఏమిరా ఎలా ఉన్నావు..ఏమి చేస్తున్నావు.. పెళ్లి అయ్యిందా... పిల్లలు ఏమి చేస్తున్నారని ఆప్యాయంగా పలుకరించుకుంటూ తమ చిన్ననాటి తీపి గురుతులను నెమరేసుకున్నారు. అనంతరం పాఠశాల అభివృద్ధికోసం 15,100 రూపాయలు హెడ్మాస్టర్ శ్రీనివాస రెడ్డికి అందించారు.

## ఘనంగా నూతన రథ మండల పూజ



కూడేరు**(కదిలించే వార్త) మే 25:** కూడేరు మండలంలో ప్రసిద్ధిగాంచిన పార్వతి పరమేశ్వర జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయ నూతన రథ మండల పూజ ఆదివారం ఘనంగా జరిగింది .వేద పండితులు ఉదయం ఏడు గంటలకు రుద్ర సహాకారం, రతాంగ హొమాలను చేపట్టారు .9 గంటలకు పూర్ణాహుతి ,మహా మంగళారతి ఇచ్చారు. తర్వాత శివపార్వతులకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ సంక్షేమ నిధి నుండి ఆర్థిక సహాయం

## అందజేసిన జిల్లా అధ్యక్షుడు గాదె లింగమూర్తి



పరకాల **(కదిలించే వార్త) మే 25:** ఉమ్మడి వరంగల్ జిల్లా పరకాల మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన శనిగరపు శ్రీకాంత్ అవుట్ డోర్ ఫోటోగ్రాఫర్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాశ్వత సభ్యుడు ఇటీవల అకాల మరణం చెందగా వారి భార్య జన్ను ప్రవళికకు 60,000/- రూపాయల చెక్కును ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గాదే లింగమూర్తి అందజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పరకాల డివిజన్ సంఘ బాధ్యులు, అవుట్ డోర్ ఫోటో, ఇన్ డోర్ ఫోటో సంఘ బాధ్యులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం కార్యనిర్వహక అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి పెరుమల్ల దయాకర్, కోశాధికారి వెన్నం. సత్యనారాయణ, కుటుంబ బరోస ఇంచార్జ్ భూపతి సూరిబాబు, ఉపాధ్యక్షుడు అబ్బాడి రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రంగు పూర్ణ చందర్, ఆకుల శ్రీధర్, కనుకుంట్ల కృష్ణ, రమేష్, కోడేపాక భాస్కర్, పరకాల పట్టణ ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## విలీన గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తానన్న ఎమ్మెల్యే నాగరాజు

**ఎన్నికల నాటికి విలీన గ్రామాలలో చుక్క**

**నీరు నిల్వకుండా ప్రత్యేక చర్యలు.**



వరంగల్ **(కదిలించే వార్త) మే 25:** వచ్చే ఎన్నికల నాటికి ప్రతి కాలనీలో చుక్క నీరు నిల్వకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఎస్ అర్ నగర్ లో సుమారు 50 లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘం నిధులతో రోడ్డు సైడ్ డ్రైన్ ల నిర్మాణం కోసం నగర మేయర్ గుండు సుధారాణితో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు. అనంతరం ఎన్టీఆర్ నగర్ లో జిడబ్ల్యూఎంసి జనరల్ 20 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేసి మాట్లాడుతూ స్థానిక ప్రజల అవసరాల దృష్ట్యా సమవుజ్జీగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న క్రమంలో నిర్ణీత సమయంలో రోడ్లు, డ్రైన్ నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి కై నిరంతరం ప్రజలందరూ ప్రభుత్వానికి అధికారులకు సహకరించాలని కోరారు. అభివృద్ధి కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ప్రజలు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తే ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటమని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం సమవుజ్జీగా చేస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని విలీన గ్రామాల కోసం ఆలోచన చేయక చాలా కాలనీలలో డ్రైన్ సీసీ రోడ్ల అవసరం ఉన్నదని క్రమేపీ మున్సిపల్ నుంచి ఆర్ అండ్ బి నుంచి నిధులను తీసుకువస్తూ పనులను చేపిస్తున్నమని తెలిపారు. డివిజన్ లోని పలుసమస్యలు నా దృష్టిలో ఉన్నాయి అని ఒక్కొక్కటి అన్ని నెరవేరుస్తానని అన్నారు. ప్రధాన సమస్యలు ఇళ్ళ పట్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇప్పిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. సిడిఎఫ్, మున్సిపల్ నిధులతో డివిజన్ లోని అన్నీ కాలనీలను అభివృద్ధి చేస్తానన్నారు. అంతేకాకుండా మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య వివరిస్తే త్వరితగతిన పని పూర్తి చేసే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన-సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముచ్చర్ల స్టాలిన్, ఈర్ల రాజేందర్ ఎనుమాముల గ్రామ శాఖ అధ్యక్షుడు సౌరం చిన్నయ్య, బండ్ల సురేందర్, వరంగల్ భాషా, పురాణం రవి, పైసా మహేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి రాకేష్, కస్తూరి భరత్, పిట్ట సుధీర్, తో పాటు డివిజన్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంతోషంగా సాగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



10Th Class 1999-2000 Batch
ZPHS KUDERU

కూడేరు **(కదిలించే వార్త) మే 25:** కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999 -2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాటి విద్యార్థులంతా హైస్కూల్లో కలిశారు. అదే విధంగా అప్పటి ఉపాధ్యాయులను ఆహ్వానించడంతో వారు వచ్చారు. దీంతో హై స్కూల్ ఆవరణమంతా పండగ వాతావరణం నెలకొంది. సాయంత్రం వరకు పూర్వ విద్యార్థులు సందడి చేశారు. ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు .ఏరా .. ఏవే ఎలా ఉన్నావంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.అంతా ఒకచోట కలవడం మమ్మల్ని గుర్తుపెట్టుకుని ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

## మానవ మృగాన్ని ఎన్కౌంటర్ చేయాలి,

**చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలి**

**నిందితునికి బహిరంగంగా ఉరి శిక్ష వేయాలి**

**దళిత ఫౌండేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్**




పులివెందుల అర్బన్ **(కదిలించే వార్త) మే 25:** కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలో నాలుగేళ్ల చిన్నారి దీక్షితపై ఒక యువకుడు అత్యాచారం చేసే చంపి ముళ్ళపదలో పడి వేయడం దారుణమని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం పులివెందుల పట్టణంలో పగలగొట్టిన బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీ నుంచి కొనసాగింపజేశారు. పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు బ్యానర్ పట్టుకొని ర్యాలీని నిర్వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద కవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. మానవ మృగాన్ని ఎన్కౌంటర్ చేయాలి, లేదా బహిరంగంగా ఉరిశిక్ష వేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులపై అత్యాయత్నానికి పాల్పడిన వారిని బహిరంగంగా ఎన్కౌంటర్ చేస్తే, ఇంకొకరు ఇలా చేయకుండా ఉంటారన్నారు. ఇలాంటి మానవ మృగాలు సమాజంలో చాలామంది ఉన్నారు అన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద కొవ్వొత్తులతోనిరసన కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. చిన్నారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల అంబేద్కర్ కమిటీ, పులివెందుల పాస్టర్స్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు పండుగను విజయవంతం చేద్దాం రండి

**కడప మహానాడుకు తరలి రావాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**

**జగన్ రెడ్డి ఇలాకాలో అప్పుడే భయం మొదలైంది**

**అందుకే కరోనా అంటూ నాటకాలు మొదలు పెట్టారన్న సునీత**



రాప్తాడు నియోజకవర్గం, **(కదిలించే వార్త) మే 25:** కడపలో రేపటి నుంచి జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలు, నాయకులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయి మహానాడు నేపథ్యంలో ఆమె అనంతపురంలోని తన నివాసంలో పార్టీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహానాడు అనేది ఒక పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామన్నారు. ఆనాడు ఎన్టీఆర్ దగ్గర నుంచి నేటి వరకు ఇది ప్రతి కార్యకర్తకు పండుగ లాంటి రోజన్నారు. తొలిసారి కడపలో జరుగుతున్న ఈ మహానాడుకు మొదటి రెండురోజులు ఒక్కోరోజు 30వేలమందికి పైగా ప్రతినిధులు మూడవ రోజు జరిగే బహిరంగసభకు కనివినీ ఎరుగని రీతిలో 5లక్షల మంది వరకు నాయకులు కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్ర నాయకత్వం, మహానాడు నిర్వహణ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. రాప్తాడు నియోజకవర్గం నుంచి కూడా పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివస్తున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జగన్ ఇలాకాలో మహానాడు అన్నప్పటి నుంచి వైసీపీలో వణుకు మొదలైందన్నారు. ఇప్పటికే 11సీట్లకు పరిమితమైన వైసీపీ.. రానున్న రోజుల్లో ఇంకా పతనావస్థకు చేరుకుంటుందన్నారు. ఆ భయంతోనే అప్పుడే కడపలో జరిగే పసుపుపండుగకు ఆటంకం సృష్టించాలని చూస్తున్నారని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కరోనా కేసులు లేనప్పటికీ మహానాడు ద్వారా కొవిడ్ మరింత విజృంభించే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నరాన్నారు. మహానాడును వాయిదా వేసుకోమని చెప్పడం.. అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం చూస్తుంటే.. వారిలో భయం ఏవిధంగా ఉందో అర్థమవుతోందన్నారు. టీడీపీ కార్యకర్తలు ఇవేవి పట్టించుకోకుండా మహానాడును విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే సునీత కోరారు.

## ఆంధ్ర సీనియర్ క్రికెట్ జట్టుకు మచ్చా దత్తారెడ్డి, వినయ్ కుమార్ ఎంపిక

దేవ్ భూమి గోల్డ్ కప్ కు ఆంధ్ర సీనియర్ జట్టు ఎంపిక



అనంతపురం,**(కదిలించే వార్త) మే 25:** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్గొనే ఆంధ్ర సీనియర్ జట్టును ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ ఎంపిక చేసింది దేవ్ భూమి జాతీయస్థాయి సీనియర్ అంతర్ రాష్ట్రాల క్రికెట్ పోటీలో పాల్గొనే ఆంధ్ర జట్టుని ఎంపిక చేసింది ఎంపికలో అనంతపురం జిల్లాకు చెందిన అనంతపురం సీనియర్ క్రికెట్ క్రీడాకారులు మచ్చా దత్తారెడ్డి, వినయ్ కుమార్ ఆంధ్ర సీనియర్ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యారు ఈ నెల 29 నుంచి డెహ్రాడూన్ లో జరగనున్న దేవ్ భూమి గోల్డ్ కప్ సీనియర్ క్రికెట్ పోటీలలో వీరు పాల్గొంటారు. అనంతపురం నుంచి గత ఏడాది కాలంలో ప్రతిభను కనబరచిన క్రికెటర్లను ఈ పోటీలకు ఎంపికచేశారు. అనంతపూర్‌కు చెందిన కుడిచేతి వాటం టాప్-ఆర్డర్ బ్యాట్స్‌మన్ మరియు వికెట్ కీపర్ ఆంధ్ర రంజీ ప్లేయర్ మచ్చా దత్తా రెడ్డి గత ఏడాది ఆంధ్ర సీనియర్ పురుషుల జట్టుకు ఎంపికయ్యాడు. అతను గతంలో రెండు సీజన్లలో ఆంధ్ర అండర్ 19 జట్టుకు మరియు కడపలో గోవాపై తన తొలి సెంచరీ సాధించిన ఆంధ్ర అండర్ 23 పురుషుల జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. అనంతపూర్‌లోని కురుగుంట గ్రామానికి చెందిన ఎడమచేతి వాటం స్పిన్నర్ మరియు ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ అయిన బి. వినయ్ కుమార్‌ను ఆంధ్ర సీనియర్ పురుషుల జట్టుకు ఎంపిక చేశారు. ఆంధ్ర రంజీ ట్రోఫీ జట్టులో కూడా అతను పాల్గొన్నాడు. అనంతపురం జిల్లా నుంచి దేవ్ భూమి గోల్డ్ కప్ క్రికెట్ పోటీలకు ఎంపికైన మచ్చా దత్తారెడ్డి, వినయ్ కుమార్ లను జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, కార్యదర్శి భీమలింగరెడ్డి ఇతర సభ్యులు, సీనియర్ క్రికెటర్లు అభినందించారు.



## పసిడి ధర మళ్లీ పెరిగింది..!
# హైదరాబాద్‌లో తులం ఎంతంటే..?



బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. రికార్డు స్థాయికి ధరలు చేరగా.. ఇటీవల వరుసగా నాలుగు రోజులు తగ్గుతూ వచ్చి ఊరటనిచ్చాయి. తాజాగా బుధవారం మార్కెట్‌లో ధర మళ్లీ పెరిగింది. రూ.235 పెరిగి తులం ధర రూ.రూ.90,685కి చేరుకున్నాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. 99.5 శాతం ప్యూరిటీ బంగారం 10 గ్రాములకు రూ.235 పెరిగి రూ.90,235కి చేరింది. ఇటీవలి నష్టాల తర్వాత రిటైలర్లు తాజాగా కొనుగోలు చేయడంతో పసిడి ధరలు పెరిగినట్లుగా వ్యాపారులు పేర్కొంటున్నారు. గ్లోబల్ మార్కెట్‌లో బలమైన ట్రెండ్ కారణంగా సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందని పేర్కొన్నారు. ఇక వెండి ధర రూ.1,500 పెరిగి కిలోకు రూ.1,01,500కి చేరింది. మరో వైపు ప్రపంచ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ 0.16 శాతం పెరిగి ఔన్సుకు 3,024.96 డాలర్లకు చేరింది. పెట్టుబడిదారుల డిమాండ్, సురక్షితమైన పెట్టుబడి గోల్డ్‌కి డిమాండ్, ఈటీఎఫ్‌ల నుంచి బలమైన ఇన్‌ఫ్లో కారణంగా బుధవారం బంగారం స్వల్పంగా పెరిగింది. ఇక ఏప్రిల్ 2న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై కొత్త వాణిజ్య విధానాన్ని ప్రకటించనున్నారు. యూఎస్ సుంకాల నిర్ణయంపై అనిశ్చితి కారణంగా బంగారానికి మద్దతు లభిస్తుందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ (కమోడిటీస్) విశ్లేషకులు సౌమిల్ గాంధీ తెలిపారు. సెక్యూరిటీస్, కమోడిటీ అండ్ కరెన్సీ, రీసెర్చ్ అనలిస్ట్-వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ ఈ వారం చివరలో విడుదలకానున్న యూఎస్ జీడీపీ, కోర్ పర్సనల్ కన్స్యూమ్ ఎక్స్‌పెన్షన్ ప్రైస్ ఇండెక్స్‌తో సహా కీలకమైన స్థూల ఆర్థిక డేటా కోసం మార్కెట్‌కు చెందిన వారంతా ఎదురు చూస్తున్నారన్నారు. రష్యా-ఉక్రెయిన్ పరిణామాలు సైతం విస్తృత ధోరణిని ప్రభావితం చేస్తాయని.. డిమాండ్‌ను పెంచుతుందని త్రివేది పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల గోల్డ్ రూ.81,950 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి ధర రూ.89,400గా ఉన్నది. ఇక కిలో వెండి ధర రూ.1,11,000గా చేరింది.

## భారత్‌ను వీడేందుకే సంపన్నుల ఆసక్తి..!
# సర్వేలో షాకింగ్ విషయాలు..!



దేశానికి సంపన్నులు పలువురు భారత్‌ను వీడి ఇతర దేశాల్లో నివసించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కనీసం 22శాతం మంది సూపర్ రిచ్ ఇండియన్స్ మెరుగైన జీవన ప్రమాణాలు, సులభమైన వ్యాపార వాతావరణం తదితర కారణాలతో దేశాన్ని వీళ్లాలని కోరుకుంటున్నట్లుగా ఓ సర్వే షాకింగ్ విషయాలు వెల్లడించింది. ఈ సర్వే 150 మంది అల్ట్రా రిచ్ వ్యక్తులు (%ఖఎచీ×%)పై నిర్వహించారు. సర్వే ప్రకారం.. ఆయా సంపన్నులంతా గోల్డెన్ వీసా స్కీమ్‌ని దృష్టిలో పెట్టుకొని.. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (%ఖూజు%) లాంటి దేశాల్లో స్థిరపడాలని కోరుకుంటున్నారు. దేశానికి చెందిన ప్రముఖ అసెట్ మేనేజర్ కంపెనీ కొటక్.. ప్రైవేట్ కన్సల్టింగ్ కంపెనీ ఈవైతో కలిసి సర్వే నిర్వహించింది. వాస్తవానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకారం.. ప్రతి సంవత్సరం 25లక్షల మంది భారతీయులు ఇతర దేశాలకు వలస వెళ్తున్నారు. సర్వేలో పాల్గొన్న ప్రతి ఐదుగురు అల్ట్రా రిచ్ వ్యక్తుల్లో ఒకరు ప్రస్తుతం వలస వెళ్లే పనిలో కొందరు ఉండగా.. మరికొందరు వలస వెళ్లేందుకు యోచిస్తున్నారని సర్వే ఫలితాలు తెలిపాయి. ఇందులో చాలామంది తమ భారతీయ పౌరసత్వాన్ని నిలుపుకుంటూనే.. తమకు నచ్చిన దేశంలో శాశ్వతంగా నివసించాలని కోరుకుంటున్నట్లుగా సర్వే పేర్కొంది. మెరుగైన జీవన ప్రమాణాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, జీవనశైలిని కోరుకుంటున్నట్లుగా సర్వే పేర్కొంది. మూడింట రెండువంతుల కంటే ఎక్కువ మంది వ్యాపార కార్యకలాపాలు సులభతరం చేసేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. వారంతా వలస వెళ్లే నిర్ణయాన్ని 'భవిష్యత్ పెట్టుబడి'గా అభివర్ణించడంతో పాటు తమ పిల్లలకు మంచి ఉన్నత విద్యను అందించాలనే కోరిక కూడా వలసకు ప్రేరేపిస్తుందని సర్వే నివేదిక తెలిపింది. ఈ సందర్భంగా కొటక్ మహీంద్రా బ్యాంక్ చైర్మన్ గౌతమి గవాంకర్ మాట్లాడుతూ వలస వెళ్లే నిర్ణయాన్ని దేశం నుంచి బయటకు వెళ్లే మూలధనంగా చూడొద్దన్నారు. అలాంటి కార్యకలాపాలపై పరిమితులు విధించడం వల్ల ఓ వ్యక్తి తన నివాస స్థలాన్ని మార్చినప్పటికీ.. డబ్బు బయటకు వెళ్లదన్నారు. ప్రస్తుతం భారతీయ పౌరుడుద ఏశం నుంచి సంవత్సరానికి 2.50లక్షల డాలర్లు మాత్రమే తీసుకువెళ్లగలడని.. ప్రవాస భారతీయుడు మాత్రం మిలియన్ డాలర్లు తీసుకువెళ్లేందుకు అనుమతి ఉందన్నారు. ఇది పెద్ద ఎత్తున మూలధనం తరలింపు లేదని నిర్ధారిస్తుందన్నారు. వ్యవస్థాపకులు, వారి వారసుల కంటే నిపుణులు దేశం విడిచి వెళ్లేందుకు ఎక్కువ మొగ్గు చూపుతున్నారని సర్వే చెబుతున్నది. 36-40 సంవత్సరాలు.. 61 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు గల వ్యక్తులు వలస వెళ్లేందుకు మొగ్గు చూపుతున్నారని పేర్కొంది. ఇక 2023 లెక్కల ప్రకారం.. అల్ట్రా రిచ్‌గా జాబితాలో 2.83లక్షల మంది భారతీయులు ఉన్నారు. ఇందులో ప్రతి ఒక్కరి నికర విలువ రూ.25కోట్ల కంటే ఎక్కువ. వారి మొత్తం సంపద రూ.2.83లక్షల కోట్లుగా అంచనా. సర్వే ప్రకారం.. 2028 నాటికి ఈ సంఖ్య 4.3లక్షలకు పెరుగుతుంది. వారి సంపద రూ.359లక్షల కోట్లకు చేరనున్నది.

## శామ్ సంగ్‌కు షాక్ ఇచ్చిన కేంద్రం..
# ఏకంగా రూ.5,154 కోట్ల జరిమానా..!




దక్షిణ కొరియాకు ఎలక్ట్రానిక్స్ దిగ్గజ సంస్థ శామ్ సంగ్‌కు కేంద్ర ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. కంపెనీతో పాటు అధికారులకు 601 మిలియన్ డాలర్ల పన్నులతో పాటు జరిమానా విధించింది. ఇది భారతీయ కరెన్సీలో సుమారు రూ.5,154 కోట్లు. టెలికాం పరికరాలకు సంబంధించిన దిగుమతి సుంకాన్ని తప్పించుకునేందుకు అవకతవకలకు పాల్పడిందన్న కారణంతో కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతేడాది భారత్‌లో కంపెనీ సుమారు రూ.8,183 కోట్ల నికర లాభాన్ని ఆర్జించగా.. భారీ పన్ను, జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకున్నది. అయితే, శామ్ సంగ్ టాక్స్ ట్రిబ్యునల్ లేదంటే కోర్టులో సవాల్ చేసే అవకాశం ఉన్నది. శామ్ సంగ్ కంపెనీ నెట్‌వర్క్ విభాగం 'రిమోట్ రేడియో హెడ్' అనే డివైజ్‌తో పాటు పలు టెలికాం పరికరాలను దిగుమతి చేస్తున్నది. ఈ డివైజ్ 4జీ కమ్యూనికేషన్ వ్యవస్థలో మొబైల్ టవర్‌కు కీలకం. ఈ పరికరాలకు 10 నుంచి 20శాతం వరకు సుంకాలు విధించే అవకాశం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. కానీ, దిగుమతి సుంకాలను తప్పించుకునేందుకు శామ్ సంగ్ ఆయా పరికరాలను తప్పుగా వర్గీకరించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. 2018 నుంచి 2021 మధ్య దక్షిణ కొరియా, వియత్నాం నుంచి 784 మిలియన్ డాలర్ల (రూ.6,717కోట్లు) విలువైన పరికరాలు దిగుమతి చేసుకున్నా.. ఎలాటి పన్ను చెల్లించలేదని సంబంధిత వర్గాలు చెప్పాయి. కస్టమ్ సుంకాలను తప్పించుకునేందుకు శామ్ సంగ్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు పత్రాలను సమర్పించిందని ప్రభుత్వ విచారణలో తేలింది. సదరు కంపెనీ వ్యాపార నీతి, పరిశ్రమ ప్రమాణాలను ఉల్లంఘించిందని కస్టమ్స్ కమిషనర్ సోనాల్ బజాజ్ పేర్కొన్నారు. లాభాలను పెంచుకునే ఉద్దేశంతో మాత్రమే శామ్ సంగ్ అవకతవకలకు పాల్పడిందని కస్టమ్స్ అధికారులు పేర్కొంటున్నారు. 2021లో కస్టమ్స్ అధికారులు ముంబయి, గురుగ్రామ్‌లోని శామ్ సంగ్ కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో పలు పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత కంపెనీకి చెందిన సీనియర్ అధికారులను కస్టమ్స్ విచారించింది. ఆర్ఆర్‌హెచ్ ట్రాన్సీవర్ కేటగిరిలో ఉందని.. అది కూడా సుంకాలకు లోబడి ఉందని ప్రభుత్వం పేర్కొంది. అయితే, కంపెనీ మాత్రం వ్యతిరేకించింది. ఆర్ఆర్‌హెచ్ ట్రానీవర్‌గా పని చేయదని, దాంతో టారిఫ్ మినహాయింపులకు అర్హత, దిగుమతి సుంకాలు విధించరాదని కంపెనీ వాదిస్తున్నది. ఈ క్రమంలోనే కంపెనీకి కేంద్రం ఏడుగురు శామ్ సంగ్ ఎగ్జిక్యూటివ్‌లకు రూ.694 కోట్ల వ్యక్తిగత జరిమానా, మరో రూ.4460కోట్లు కంపెనీకి పన్ను విధించింది.

# వరుస లాభాలకు బ్రేక్.. భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. ఇటీవల వరుసగా ఏడు సెషన్లలో లాభాల్లో కొనసాగిన మార్కెట్లు గురువారం భారీగా పతనమయ్యాయి. యూఎస్ టారిఫ్ విధానాల్లో స్పష్టత లేకపోవడం.. చమురు ధరల పెరుగుదల.. ఇటీవల మార్కెట్‌లో ర్యాలీ కొనసాగుతుండడంతో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఉదయం ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికి సెన్సెక్స్ 78,167.87 గరిష్ఠానికి చేరుకుంది. ప్రారంభంలోనే 150.68 పాయింట్లు లాభపడింది. ఆ తర్వాత సెన్సెక్స్ అమ్మకాలతో ఒత్తిడికి గురైంది. దాంతో ఒక దశలో 822.97 పాయింట్లు పతనమైంది. ఇంట్రాడేలో 78,167.87 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 77,194.22 పాయింట్ల కనిష్ఠాన్ని తాకింది. చివరకు 728.69 పాయింట్లు తగ్గి.. 77,288.50 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 181.80 పాయింట్లు పతనమై.. 23,486.85కి చేరింది. నిఫ్టీలో ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్, హీరో మోటోకార్ప్, భారతీ ఎయిర్‌టెల్, గ్రాసిమ్, ఎంఅండ్ఎం, టైటాన్ కంపెనీ, బ్రిటానియా లాభపడ్డాయి. ఎన్టీపీసీ, టెక్ మహీంద్రా, సిప్లా, బజాజ్ ఫైనాన్స్, బీపీసీఎల్, యాక్సిస్ బ్యాంక్, అపోలో హాస్పిటల్, ఇన్ఫోసిస్, విప్రో నష్టపోయాయి. యూఎస్ వాణిజ్య విధానంపై అనిశ్చిత మధ్య పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కొన్ని దేశాలకు టారిఫ్ నుంచి మినహాయింపులు ఉంటాయని ప్రకటించారు. అయితే, ఈ విషయంలో స్పష్టత కొరవడింది. ఈ అస్పష్టత కారణంగా భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను అస్థిరపరిచింది. గతవారంలో దలాల్ స్ట్రీట్‌లో ర్యాలీ కొనసాగింది. ఈ క్రమంలో గురువారం పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్ ఒత్తిడికి గురైంది. ఫలితంగా సూచీలు పతనమయ్యాయి. మరో వైపు డాలర్ మారకంతో పోలిస్తే రూపాయి 6 పైసలు తగ్గి 85.78కి చేరింది. దీనికి తోడు వెనిజులా నుంచి చమురు, గ్యాస్ దిగుమతి చేసుకునే దేశాలపై సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో చమురు ధరలు బుధవారం భారీగా పెరిగాయి. భారత్ ముడి చమురును దిగుమతి చేసుకుంటున్న విషయం తెలిసిందే. ముడి చమురు ధరలు పెరిగే అవకాశం ఉండడంతో భారత స్టాక్స్‌పై ప్రత్యక్షంగా ప్రభావం పడే అవకాశం ఉన్నది.

## బీజేపీ అనాలోచిత నిర్ణయాలు 1948 నాటి
# కంటే దిగజారిన భారతీయ ఎగుమతులు










అచ్చేదిన్ తీసుకొస్తామంటూ పదకొండేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. తన అనాలోచిత నిర్ణయాలతో అన్ని రంగాలనూ అస్తవ్యస్తం చేసింది. రూపాయి పతనం కనిష్ఠ స్థాయికి చేరుకోగా, ఇప్పుడు ఎగుమతుల్లోనూ దేశం అట్టడుగునకు దిగజారింది. స్వాతంత్ర్య కాలం నాటికి అంతర్జాతీయ ఎగుమతుల్లో దేశ వాటా 2.2 శాతంగా ఉండగా, ప్రస్తుతం అంతకన్నా తక్కువ 1.6 శాతం నమోదైంది. ఏడున్నర దశాబ్దాల కిందటితో పోల్చిచూస్తే దేశీయ ఎగుమతులు దారుణంగా పతనమవడం గమనార్హం. మరి, 'మేకిన్ ఇండియా ' ఆడంబరం ఏమైనట్టు? 'విశ్వగురు భారత్' ఎందుకిట్ల మారినట్టు? (స్పెషల్ టాస్క్ బ్యూరో) హైదరాబాద్, మార్చి 25 (నమస్తే తెలంగాణ ) : ఎగుమతులు ఎక్కువగా ఉన్న దేశం ఆర్థికంగా పుష్టిగా ఉంటుందంటారు ఆర్థిక నిపుణులు. ఎగుమతుల విలువ పెరిగితే.. అంతర్జాతీయంగా ఆ దేశానికి పరపతి పెరుగుతుంది. దౌత్య సంబంధాలు బలపడటంతో పాటు విదేశీ కరెన్సీ నిల్వలు పెరుగుతాయి. దేశీయంగా కంపెనీల సంఖ్య పెరిగి ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయి. అయితే, ప్రధాని నరేంద్రమోదీ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి అంతర్జాతీయంగా వివిధ అంశాల్లో దేశ పరపతి పడిపోతూనే ఉన్నది. కేంద్రంలోని బీజేపీ సర్కారు అనాలోచిత నిర్ణయాలతో తాజాగా దేశీయ ఎగుమతుల విలువ చరిత్రలో చూడనటు వంటి స్థాయికి దిగజారింది.

ఎగుమతుల్లో క్షీణత 10.9 శాతం

కీలక రంగాల్లో ఎగుమతులు అంతకంతకూ పడిపోతున్నాయి. పెట్రోలియం, నేత వస్త్రాలు-దుస్తులు, సముద్ర ఉత్పత్తులు, ప్లాస్టిక్స్, రత్నాలు-ఆభరణాలు వంటి కార్మిక శక్తి అధికంగా ఉన్న రంగాలు తీవ్ర నైరాశ్యంలోకి కూరుకుపోయాయి. గత ఫిబ్రవరిలో ఆయా దేశాలకు భారత్ నుంచి జరిగిన ఎగుమతుల విలువ 36.9 బిలియన్ డాలర్లకు పడిపోయింది. నిరుడు ఇదే నెలతో పోలిస్తే ఎగుమతుల్లో క్షీణత 10.9 శాతంగా రికార్డయ్యింది. ఏడాది వ్యవధిలో దేశీయ వస్తు ఎగుమతుల విలువ 4.5 బిలియన్ డాలర్ల మేర క్షీణించినట్టు తెలుస్తోంది. 1948లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 2.2%గా నమోదవ్వగా.. 2025లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 1.6%గానే రికార్డయ్యింది. అంటే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దేశీయ ఎగుమతులతో పోలిస్తే.. బీజేపీ ప్రభుత్వ హయాంలో వస్తు ఎగుమతుల వాటా మరింతగా పతనమైంది.

### మేకిన్ ఇండియా.. జోకిన్ ఇండియా

దేశీయ కంపెనీలను, ఉత్పత్తులను ప్రోత్సహించడానికి తద్వారా ఎగుమతులను పెంచడానికంటూ 2014 సెప్టెంబర్ 25న 'మేకిన్ ఇండియా' పేరిట బీజేపీ సర్కారు ఓ ఆర్భాటపు కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. తయారీ రంగంలో ఏటా 12-14 శాతం వృద్ధిరేటును నమోదు చేస్తామని, 2022 నాటికి జీడీపీలో తయారీ రంగం వాటాను 25 శాతానికి పెంచి 10 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఊదరగొట్టింది. అయితే, పదేండ్ల అనంతరం 'మేకిన్ ఇండియా' 'జోకిన్ ఇండియా'గా మారినట్టు గణాంకాలను బట్టి అర్థమవుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 35,567 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) మూతబడినట్టు ఇటీవల ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్రం పార్లమెంట్ వేదికగా సమాధానమిచ్చింది. 2019 జూలై నాటికి దేశవ్యాప్తంగా 6.8 లక్షల కంపెనీలు మూతబడ్డట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆ ఏడాది పేర్కొనడం తెలిసిందే. దీన్ని బట్టి రోజుకు సగటున దేశవ్యాప్తంగా 300 కంపెనీలు మూతబడుతున్నట్టు కార్మిక హక్కుల కార్యకర్తలు చెప్తున్నారు. మొత్తంగా మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన మేకిన్ ఇండియా అట్టర్‌ఫ్లాప్‌గా మారిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### ఎగుమతుల వాటా ఇలా..

1947-48లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 2.2 శాతం

2024-25లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 1.6 శాతం

దేశీయ వస్తు ఎగుమతుల విలువ

2024 ఫిబ్రవరిలో 41.4 బిలియన్ డాలర్లు

2025 ఫిబ్రవరిలో 36.9 బిలియన్ డాలర్లు

ఏడాది వ్యవధిలో పతనం 4.5 బిలియన్ డాలర్లు

ఎగుమతులు పెరిగితే లాభమేంటి?

దేశ పరపతి పెరుగుతుంది.

అంతర్జాతీయంగా ప్రాతినిధ్యం దక్కుతుంది.

విదేశీ కరెన్సీ నిల్వలు పెరుగుతాయి.

దేశీయంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

దౌత్య సంబంధాలు బలపడతాయి.

చిన్న దేశాలే బెటర్

నేత వస్త్రాలకు సంబంధించి బంగ్లాదేశ్, వియత్నాం వంటి చిన్న దేశాలు ఎగుమతుల్లో ఏటా 6 శాతానికి పైగా వృద్ధి నమోదు చేస్తుంటే, మన దగ్గర వృద్ధిరేటు ఒక్క శాతం కూడా ఉండట్లేదు. వస్త్ర పరిశ్రమకు కేంద్రం ఆశించిన స్థాయిలో ప్రోత్సాహకాలు ఇవ్వట్లేదని వ్యాపారులు చెప్తున్నారు.

### ఒక్క శాతమూ దాటట్లేదు

పాదరక్షల రంగంలో ప్రపంచ వాణిజ్య విస్తరణ 5 శాతం దాకా ఉన్నది. అయితే, భారత్‌లో ఇది ఒక్క శాతం కూడా మించట్లేదు.

ఆర్థిక వ్యవస్థకు నష్టమే

కార్మిక శక్తి ఎక్కువగా ఉన్న రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించకపోతే, నిరుద్యోగం మరింతగా పెచ్చరిల్లవచ్చు. అదే జరిగితే, ఆర్థిక వ్యవస్థే అల్లకల్లోలమయ్యే ప్రమాదం ఉంది.

## కరెంటును స్టోర్ చేసుకుని క్యాష్ చేసుకోవచ్చు
# మార్కెట్లోకి కొత్త ప్రొడక్ట్.. ధర ఎంతంటే?





ఎలక్ట్రిక్ టూవీలర్స్ తయారీ సంస్థ ప్యూర్ సరికొత్త రంగంలోకి అడుగుపెట్టింది. ఇళ్లలో, వాణిజ్య ప్రదేశాలలో, గ్రిడ్ స్థాయిలో ఉపయోగించే ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్స్ 'ప్యూర్-పవర్' పేరుతో మార్కెట్‌లోకి తెచ్చింది. ఈ ఉత్పత్తులు విద్యుత్తును నిల్వ చేసి అవసరానికి తగినట్లు వాడుకోడానికి వీలు కల్పిస్తాయి. సాధారణ యూపీఎస్‌లలో ఉండే లెడ్ ఆక్సైడ్ బ్యాటరీలకు బదులుగా అత్యాధునిక లిథియం-అయాన్ బ్యాటరీలను ఉపయోగిస్తాయి. సౌర విద్యుత్తు వంటి సంప్రదాయేతర ఇంధన వనరుల నుంచి వచ్చే విద్యుత్తును అదనపు పరికరాలు లేకుండా నిల్వ చేయగలవు. ఉదాహరణకు, ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 'ప్యూర్-పవర్: హోం'ను వాడితే, ఇంటికి కావలసిన విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవడమే కాకుండా మిగిలిన విద్యుత్తును ప్రభుత్వానికి అమ్మవచ్చు. నీతీ ఆయోగ్ సభ్యుడు, డీఆర్‌డీవో మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వి.కె.సారస్వత్ మంగళవారం హైదరాబాద్‌లోని నోవోటెల్‌లో ఈ ఉత్పత్తులను లాంఛనంగా ప్రారంభించారు. ప్యూర్ సంస్థ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నిశాంత్ దొంగరి మాట్లాడుతూ, "దేశమంతటా రానున్న 18 నెలల్లో 300 మంది డీలర్ల ద్వారా 'ప్యూర్-పవర్' ఉత్పత్తులను మార్కెట్ చేయనున్నాము" అని తెలిపారు. ఈ ఉత్పత్తులు యూపీఎస్‌లతో పోలిస్తే ఎన్నో విధాలుగా ప్రత్యేకమైనవని, నానో పీసీఎం మెటీరియల్ ద్వారా భద్రతను పెంచామని చెప్పారు. ప్రస్తుతం రెండు రకాలను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నామని, గ్రిడ్ స్థాయిలో విద్యుత్తును నిల్వ చేసే 'ప్యూర్-పవర్: గ్రిడ్'ను వచ్చే ఏడాది లాంచ్ చేస్తామన్నారు. ఇళ్లలో, అపార్ట్‌మెంట్లలో వాడేందుకు 'ప్యూర్-పవర్: హోం' 3 కిలోవోల్ట్ ఆంపియర్ (కేవీఏ), 5 కేవీఏ, 15 కేవీఏ సామర్థ్యాల్లో లభిస్తుందని, ధర రూ.74,999 నుంచి ప్రారంభమవుతుందని వివరించారు. దుకాణాలు, కార్యాలయాలు, టెలికాం టవర్స్ కోసం 25 కేవీఏ నుంచి 100 కేవీఏ సామర్థ్యం గల 'ప్యూర్-పవర్ కమర్షియల్'ను అందుబాటులోకి తెస్తున్నామని నిశాంత్ చెప్పారు. ఈ ఉత్పత్తులు డీజిల్ జనరేటర్ల అవసరాన్ని తగ్గిస్తాయని తెలిపారు. గ్రిడ్ స్థాయిలో విద్యుత్తును నిల్వ చేసే మూడో ఉత్పత్తి 'ప్యూర్-పవర్: గ్రిడ్' 20 అడుగుల పొడవైన కంటెయినర్‌లో ఇమడగలదని, దీనిలో నాలుగు మెగావాట్ల విద్యుత్తును నిల్వ చేయవచ్చని వివరించారు. సోలార్ పార్కుల్లో దీనిని ఏర్పాటు చేస్తే, విద్యుత్తు డిమాండ్ తక్కువగా ఉన్న సమయంలో ఉత్పత్తి చేసిన విద్యుత్తును ఎక్కువ డిమాండ్ ఉన్న సమయంలో సరఫరా చేయడానికి వీలవుతుందన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి ఈ ఉత్పత్తులను బుక్ చేసుకోవచ్చని, నెలాఖరు నుంచి డెలివరీ మొదలవుతుందని తెలిపారు.

### దేశ అభివృద్ధికి కీలకం

2070 నాటికి కర్బన్ ఉద్గారాలను సున్నాస్థాయికి తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాల్లో విద్యుత్తు వాహనాలతోపాటు 'ప్యూర్-పవర్' లాంటి ఉత్పత్తులు ఎంతగానో ఉపయోగపడతాయని నీతీ ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ స్పష్టం చేశారు. 2030 నాటికి వాహనాల్లో 40 శాతం విద్యుత్తుతో నడిచేలా చేయాలని ప్రభుత్వం తీర్మానించిందని, కోటి ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని సంకల్పించిందని వివరించారు. అయితే, ప్రస్తుతం దేశంలో విద్యుత్తు వాహనాల సంఖ్య ఇరవై లక్షలకు మించడం లేదని తెలిపారు. విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ కోసం గ్రిడ్‌ను వాడితే గ్రిడ్‌పై అధిక భారం పడుతుందని, ఈ సమస్యను పరిష్కరించడానికి 'ప్యూర్-పవర్' లాంటి ఉత్పత్తులకు ప్రాధాన్యత ఏర్పడుతోందని అన్నారు. బ్యాటరీల ధరలను తగ్గించేందుకు, మరింత సమర్థవంతమైన వాటిని తయారు చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఫలిస్తే మరింత ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్యూర్ సంస్థ సహ వ్యవస్థాపకుడు రోహిత్ వడేరా తదితరులు పాల్గొన్నారు.

# తమన్నా చుట్టూ ముదురుతున్న వివాదం






హీరోయిన్‌గా క్రేజ్ తగ్గిపోవడంతో తమన్నా ఇప్పుడు ప్రత్యేక ఐటమ్ నంబర్లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. సినిమాల కంటే వీటి ద్వారానే భారీగా అందుతుండటంతో మిల్కీ బ్యూటీ గత కొంత కాలంగా వీటికే పరిమితమవుతూ వస్తోంది. హీరోయిన్‌గా క్రేజ్ తగ్గిపోవడంతో తమన్నా ఇప్పుడు ప్రత్యేక ఐటమ్ నంబర్లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. సినిమాల కంటే వీటి ద్వారానే భారీగా అందుతుండటంతో మిల్కీ బ్యూటీ గత కొంత కాలంగా వీటికే పరిమితమవుతూ వస్తోంది. క్రేజీ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేస్తూ అప్పుడప్పుడు వివాదాస్పద ఓటీటీల్లోనూ మెరుస్తూ వైరల్ అవుతున్న తమన్నా చుట్టూ ఇప్పుడు కొత్త వివాదం మొదలైంది. దీని కారణంగా తను అందుకున్న భారీ మొత్తాన్నితిరిగి చెల్లించాలనే భయం తనని ఇప్పుడు వెంటాడుతోంది. వివరాల్లోకి వెళితే..కన్నడ నాట పాపులర్ అయిన సోప్ మైసూర్ సాండల్. గత కొన్ని దశాబ్దాలుగా కష్టమర్ల నమ్మకాన్ని సొంతం చేసుకుని దక్షిణాది రాష్ట్రాల్లో అత్యధికంగా సేల్ అవుతోంది. దీన్ని ప్రభుత్వమే నిర్వహిస్తోంది. ప్రభుత్వ ఆధీనంలో గత కొన్ని దశాబ్దాలుగా సాఫీగా సాగుతున్న మైసూర్ సాండల్ అమ్మకాలని ఉత్తరాదిలోనూ పెంచాలని, ఈ సోప్‌ను ఉత్తరాది వారికి కూడా చేరువ చేయాలని కర్ణాటక ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. – 'కన్నప్ప' ఆలస్యంకు అదన్నమాట కారణం..! అందులో భాగంగానే మైసూర్ సాండల్‌ను ఉత్తరాదిలో ప్రమోట్ చేయడం కోసం బ్రాండ్ అంబాసిడర్‌గా మిల్కీ బ్యూటీ తమన్నాని ఎంచుకుంది. ఇందు కోసం తనకు రూ.6.20 కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇదే ఇప్పుడు కన్నడ నాట ప్రధాన సమస్యగా మారింది. దీనిపై వివిధ పార్టీల వారు, ప్రజా సంఘాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ తమన్నాని బ్రాండ్ అంబాసిడర్‌గా తొలగించాల్సిందేనని పట్టుబడుతున్నాయి. కానీ తమన్నా మాత్రం పెద్ద డీల్ కావడంతో ఇది చేజారి పోతే ఎలా అని మథీలవుతోందట. కానీ కన్నడ సంఘాలు మాత్రం తమన్నాని బ్రాండ్ అంబాసిడర్‌గా ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించేది లేదని ఫైట్ చేస్తున్నారు. అక్కడ లోకల్ పీలింగ్ పీక్స్‌కు చేరడం వల్లే తమన్నాని తప్పించాలని కోరుతున్నట్టుగా తెలుస్తోంది. రెండు మూడు సినిమాలకు వచ్చే డబ్బు ఈ ఒక్క డీల్‌కే వస్తుండటంతో ఎక్కడ డీల్ క్యాన్సిల్ అవుతుందోనని తమన్నా టెన్షన్ పడుతోందట.



# కసి కసిగా చూస్తూ..
# డస్కీ లుక్‌లో హీటెక్కిస్తున్న అనసూయ!




గ్లామర్ బ్యూటీ, జబర్దస్త ద్వారా మంచి ఫేమ్ తెచ్చుకున్న ముద్దుగుమ్మ అనసూయ తాజాగా చీరకట్టులో డస్కీలుక్‌లో దర్శనం ఇచ్చింది. కసి కసిగా చూస్తూ తన అందంతో కుర్రకారు మదిని దోచేస్తున్నాడు.ం ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి. అందాల ముద్దుగుమ్మ అనసూయ భరద్వాజ్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు.జబర్దస్త్ షోలో యాంకరింగ్ చేస్తూ యాంకర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. అంతే కాకుండా తన అందం, అభినయంతో యూత్‌లో మంచి క్రేజ్ సొతం చేసుకుంది. నటిగా తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అనసూయ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ మనసులో ఏదీ దాచుకోకుండా ఓపెన్‌గా చెప్పేస్తుంటుంది. కొన్నిసార్లు ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చేసిన పోస్టులు కాంట్రవర్సీ కూడా అయ్యాయి. అలా ప్రతీది కుండలు బద్ధలు కొట్టినట్లు చెప్పడం ఈ అమ్మడుకు చాలా అలవాటు ఇక జబర్దస్త్ ద్వారా మంచి ఫేమ్ తెచ్చుకున్న ఈ చిన్నది సిల్వర్ స్క్రీన్ పైకి ఎంట్రీ ఇచ్చి తన నటనతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. సోగ్గాడే చిన్నినాయన లో చిన్న పాత్రలో మెరిసిన ఈ ముద్దుగుమ్మ రంగస్థలం లో రంగమ్మత్త పాత్ర ద్వారా తన నటనతో విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుకుంది. ఇక ఈ మూవీ తర్వాత అనసూయకు ఆఫర్స్ క్యూ కట్టాయనే చెప్పాలి. దీని తర్వాత చాలా ల్లో నటించి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. పుష్ప లో కూడా దాక్షాయణి పాత్రలో తన విలనిజంతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ప్రస్తుతం పలు భాషల్లో ల్లో నటిస్తుంది.అంతే కాకుండా తెలుగులో పలు షోల్లో జడ్జ్‌గా చేస్తూ అభిమానులను ఎంటర్టైన్ చేస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ మధ్య పూజలు, వ్రతాలు చేస్తూ చాలా బిజీ అయిపోయంది. కాగా, తాజాగా ఈ చిన్నది బ్లాక్ కలర్ చీరలో డస్కీ లుక్‌లో దర్శనం ఇచ్చింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి.



# మీ మనస్తత్వం ఎల్లప్పుడూ మిగతావన్నీ నిర్మించే
# ప్రాథమిక పునాదిగా ఉంటుంది..



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ మనందరికీ సుపరిచితమే. ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే ఈ భామ మంచి స్టార్ డమ్ తెచ్చుకుంది. అంతేకాకుండా తన అందం, అభినయంతో ప్రేక్షకుల మనసులు కూడా గెలుచుకుంది. అయితే అప్పట్లో దాదాపు స్టార్ హీరోలందరి సరసన నటించి టాలీవుడ్‌ను ఓ ఊపు ఊపిన ఈ అమ్మడు.. గత కొన్ని నెలలుగా ఇండస్ట్రీకి దూరమయ్యింది. ఏమైందో ఏమో కానీ అవకాశాలు రావట్లేదు.ం 'ఇక నో మోర్ డిస్కషన్స్'.. నిర్మాతలకు భారీ షాకిచ్చిన డిప్యూటీ పవన్ ఇక ఈ భామ పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే.. కెరీర్ మంచి పీక్స్‌లో ఉన్నప్పుడే జాకీ భగ్నాని తో ప్రేమలో పడి షికార్లు చేసింది. ఇక గతేడాది అతనితో వివాహ బంధంలోకి అడుగు పెట్టింది. ప్రస్తుతం తన భర్తతో ఎంజాయ్ చేస్తూ.. వాటిని సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ ముద్దుగుమ్మ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. – ఇటాలియన్ విహారయాత్రలో ఎంజాయ్ చేస్తోన్న ప్రముఖ నటి..ఎద–థైస్ అందాలతో కాకరేపుతోందిగా! తాజాగా రకుల్ తన ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో ఓ కోట్‌ని పోస్ట్ చేసింది. 'మీ మనస్తత్వం ఎల్లప్పుడూ మిగతావన్నీ నిర్మించే ప్రాథమిక పునాదిగా ఉంటుంది' అని ఉన్న కోట్‌ను షేర్ చేస్తూ మనస్తత్వాన్ని నియంత్రించుకోండి, ఫలితాన్ని నియంత్రించండి అనే క్యాప్షన్ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710